# ప్రతి చిన్నారికి ప్రేమ, రక్షణ

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే అనేక సమస్యలను సోషల్ మీడియా ద్వారా పరిష్కరించిన లోకేష్ తాజాగా మరో పోస్టుకు బదులిచ్చారు. సంతోష్ కుమార్ అనే ఓ నెటిజన్ చదువుకు దూరమై, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న ఓ చిన్నారి వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు.వీడియోలో చిన్నారి రోడ్డుపై నిద్రమత్తులో కూర్చుని తూలుతున్నాడు. అతడి ఒంటిపై దెబ్బలు తగిలి ఉండటంతో పాటూ ఆకలితో అలమటిస్తున్నట్టు నెటిజన్ పేర్కొన్నాడు. ఆ చిన్నారి కర్నూలు సిటీలోని డ్రెస్ సర్కిల్ వద్ద ఉన్నాడని ఎలాగైనా కాపాడి, అతడిని ఆదుకోవాలని కోరాడు. తన పోస్టును మంత్రి లోకేష్ కు ట్యాగ్ చేయగా వెంటనే స్పందించాడు. ఈ వీడియో హృదయవిదారకంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. ప్రతి చిన్నారికి ప్రేమ, రక్షణ అవసరమని లోకేష్ స్పష్టం చేశారు.ఆ చిన్నారి ఎక్కడ ఉన్నా చేరదీస్తామని, రక్షిస్తామని తెలిపారు. అతడికి కావాల్సినవన్నీ ఇప్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అంతే కాకుండా చిన్నారిని కొట్టినవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారికి సాయం చేసేందుకు మరికొందరు సైతం ముందుకు వస్తున్నారు. లోకేష్ వెంటనే స్పందించడంతో ఆయనపై ప్రశంసలు కురిపిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ు

# కులగణన సర్వే నాకు ప్రేరణగా నిలిచింది

మొదటి పేజి తరువాయి

దీన్ని మరింత ప్రభావవంతంగా రూపొందించేందుకు ప్రజా చర్చలను నిర్వహించాలని ఓ సూచన చేయడానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు రాహుల్ గాంధీ. గత దశాబ్దంలో, లక్షలాది మంది కార్మికులు గిగ్ ఎకానమీలో చేరారని, తక్కువ నైపుణ్యం కలిగిన ఉద్యోగాల్లో సైతం సులభంగా ప్రవేశించగల అవకాశం, వశ్యత కల్పించడం, ప్రారంభ దశలో అందించిన ప్రోత్సాహాలు అనేక మందికి ఆదాయ ఉత్పత్తి ఆస్తులను పొందడంలో సహాయపడ్డాయి. ఇది పెద్ద మార్కెట్‌ను పొందేందుకు వారికి వేదికగా నిలిచిందని ఆయన లేఖలో రాసుకొచ్చారు.అంతేకాకుండా.. ఈ రంగంలో ఎంతోమంది కార్మికులు తమకు ఉపాధి అవకాశాలను పొందిన విజయకథలు ఉన్నాయి. అయితే, వారి ఉద్యోగ స్వరూపం కారణంగా వారు ఎదుర్కొంటున్న అసురక్షిత పరిస్థితుల గురించి అనేక సందర్భాల్లో వారు ప్రస్తావించారు. సరైన నియంత్రణల లేమి వారికి న్యాయమైన పని నిబంధనలను ఆశ్రయించే సామర్థ్యాన్ని మరింత తగ్గించిందన్నారు.

ప్రధాన సమస్యలు:

అన్యాయమైన పని పరిస్థితులు:కార్మికులు ఎదుర్కొంటున్న నష్టనివారణల కొరత, అనుభవిస్తున్న అన్యాయాలు నియంత్రణలో లేకపోవడం వల్ల తీవ్రమవుతున్నాయి.

భేదభావం:రోజువారి పనిలో సామాజిక వివక్ష , అమానుష ప్రవర్తన వంటి సమస్యలు వారికి ఎదురవుతున్నాయి.హైదరాబాదులో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల సర్వేకు ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన నాకు ప్రేరణగా నిలిచింది. ఈ చట్టానికి సంబంధించి కూడా అటువంటి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చర్చలు నిర్వహించాలని కోరుతున్నాను. అన్ని వర్గాల నుండి అభిప్రాయాలను పొందడం ద్వారా చట్టం మరింత సమర్థవంతం, సమగ్రమైనదిగా ఉంటుంది. నిర్మాణాత్మక చర్చల ద్వారా ఈ చట్టం గిగ్ ఎకానమీ భవిష్యత్తును మార్గదర్శకం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రక్రియలో నేను కూడా పాల్గొనేందుకు సంతోషిస్తాను. తెలంగాణ గిగ్ ఎకానమీకి దారి చూపేలా చట్టాన్ని రూపకల్పన చేస్తుందని నా విశ్వాసం. మీ అభివృద్ధికి మా తరపున మద్దతు ఉంటుందన్నారు రాహుల్ గాంధీ. అయితే.. ఈ లేఖను సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పంచుకుంటూ.. 'రాహుల్ గాంధీజీ.. మా పని అంతా మీ విజన్, ఆలోచనలు, పని ద్వారా ప్రేరణ పొందింది. తెలంగాణ కులాల సర్వే మిమ్మల్ని గర్వపడేలా చేయడం మాకు మరింత శక్తినిస్తుంది. మేము మీ విజన్ %ు% వాగ్దానాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర గిగ్ వర్కర్స్ పాలసీని సమగ్రంగా, కలుపుకొని, న్యాయంగా , మార్గదర్శకంగా మారుస్తాము' అని రాసుకొచ్చారు.

### అవినాష్ రెడ్డిని మరచిపోయారా?

# సజ్జల సంగతేంటి?

మొదటి పేజి తరువాయి

బాబాయి హత్య కేసు అంతు తేల్చాలని పట్టుబట్టారు.సోషల్ మీడియా ట్రోలింగ్స్‌ని దృష్టిలో ఉంచుకొని షర్మిళ విమర్శలు చేసినా, నెక్ట్స్ గురి వైఎస్ అవినాష్ రెడ్డిగా ఆమె కామెంట్స్ ని బట్టి అర్థం చేసుకోవచ్చని పొలిటికల్ విశ్లేషకుల అంచనా.ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిళ కడప జిల్లాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కడపలో మీడియా ప్రతినిధులతో షర్మిళ మాట్లాడుతూ పలు సంచలన కామెంట్స్ చేశారు.షర్మిళ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో మహిళల వ్యక్తిగత హననానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తాను స్వాగతిస్తున్నానని,అయితే పోస్టులు పెట్టిన వారి పైనే కాకుండా, అందుకు ప్రోత్సహించిన వారిపై కూడా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.సాక్షాత్తు కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినట్లు తెలిపిన పోలీసులు ఇంత వరకు అవినాష్ రెడ్డిని ఎందుకు విచారించలేదో తెలపాలన్నారు.వైసీపీ సోషల్ మీడియాకు హెడ్‌గా వ్యవహరించింది సజ్జల భార్గవ్ రెడ్డని అందరికీ తెలుసని, ఇంతవరకు సజ్జల భార్గవ్ రెడ్డిని అరెస్టు చేయకపోవడం దేనికి సంకేతమని షర్మిల ప్రశ్నించారు.తప్పు చేసే వాళ్లతో పాటు ఆ తప్పును చేయించేవాళ్లను కూడా అరెస్టు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. తప్పు చేసిన వారు ఏ ప్యాలెస్ లో ఉన్నా సరే, అరెస్టు చేయాలని అప్పుడే మహిళలకు భద్రత కలుగుతుందని షర్మిళ అన్నారు.సోషల్ మీడియా పోస్టుల ద్వారా మహిళలను కించపరచడం వంటి చర్యలు, సంఘంలో మహిళలపై చేస్తున్న దాడిగా అభివందించిన షర్మిళ పెద్దతలలను పట్టుకోవాలని సూచించారు. తనపై సాగిన సోషల్ మీడియా ట్రోలింగ్స్ పై ఫిర్యాదు చేయాలని అనుకున్నా, ఒక పార్టీ అధ్యక్షురాలుగా ఉండడంతో ఆ పని చేయలేకపోతున్నట్లు ఆమె తెలిపారు.తన బాబాయి వివేకా హత్య కేసులో ప్రోగ్రెస్ ఉందని భావిస్తున్నానని, తాను ఎప్పటికీ వైయస్ సునీత వెంట అండగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వంలో బాబాయి హత్యకు సంబంధించి బాధితులైన సునీత, సౌభాగ్యమ్మలకు న్యాయం జరుగుతుందని తాను భావిస్తున్నానన్నారు. కడప పర్యటనలో నేరుగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని దృష్టిలో ఉంచుకొని షర్మిళ చేసిన కామెంట్స్ ప్రస్తుతం జిల్లాలో సంచలనంగా మారాయి. మరి షర్మిళ చేసిన సూచనలను పోలీసులు ఏ మేరకు పాటిస్తారో వేచి చూడాలి.

# వైఎస్ జగన్ అసెంబ్లీ సభ్యత్వం రద్దు కాబోతుందా?

మొదటి పేజి తరువాయి

ఆ సయమంలో జగన్ చెప్పిన విషయం ఆసక్తికరంగా అనిపించింది.ఏపీలో కేవలం అధికారంలో ఉన్న కూటమి పార్టీలు, వైసీపీ పార్టీలు మాత్రేమే ఉన్నాయన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేనలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ఇంకా ఆ తర్వాత వైసీపీలో 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. ఏపీలో వైసీపీ తప్ప కూటమికి మిగిలిన ఏ పార్టీ కూడా ప్రతిపక్ష పార్టీగా లేదని అన్నారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చి, తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే తప్పకుండా సభకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈలోపు కూటమి ప్రభుత్వం తెలివిగా ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజును డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకుంది. అయితే డిప్యూటీ స్పీకర్‌గా రఘురామను ఎన్నుకుంటే జగన్‌ను అసెంబ్లీ సమావేశాలకు రాకుండా అడ్డుకోవచ్చని కూటమి సర్కార్ ప్లాన్‌గా తెలుస్తోంది. ఈ విషయాలన్నీ పక్కన పెడితే తాజాగా జగన్ అసెంబ్లీ సభ్యత్వం రద్దు కానున్నట్లు కొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి.ప్రస్తుతం ఏపీలో హాట్ టాపిక్‌గా మారిన విషయం మాజీ సీఎం జగన్ సభలకు గైర్హాజరు అవుతుండడమే. అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 సభ్యులు, సభలకు రావాల్సిన విధానాలను స్పష్టం చేసింది. వరుసగా ఎవరైనా సభ్యుడు కనుక 60 రోజుల పాటు సభలకు హాజరు కాకపోతే.. సదరు సభ్యుడి సభ్యత్వం (ఎమ్మెల్యే) ఆటోమేటిక్‌గా రద్దు అవుతుందని ఈ ఆర్టికల్ కుండబద్దలు కొడుతోంది. జగన్ కనుక 60 రోజుల పాటు సభలకు వెళ్లకపోతే ఆయన సభ్యత్వం కూడా రద్దయ్యే అవకాశాలున్నాయి. మరీ జగన్ ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుంటే నిజంగానే సభ్యత్వం రద్దవుతుందా లేదా అనేది చూడాలి.

# ఆక్రమణల వెనుక ఎవరున్నా విడిచిపెట్టాం: హైడ్రా కమిషనర్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆయన పెద్ద చెరువు, కొత్త చెరువు, శంభునికుంటను పరిశీలించారు. అక్కడి స్థానికులతో మాట్లాడి ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించారు. స్థానికులతో మాట్లాడిన అనంతరం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. ఈ ఆక్రమణల వెనుక ఎవరున్నా విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఇందులో అధికారుల పాత్ర ఉందని తేలినా వారిపై చర్యలు తీసుకుంటాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టంచేశారు.అంతేకాక..అధిక సంఖ్యలో అమీన్ పూర్ పెద్ద చెరువు ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయని అన్నారు. చెరువు అలుగులు, తూము మూసేయడంతో వర్షాలు కురిసినప్పుడు పరిసర ప్రాంతాల్లోకి చెరువు నీరు వస్తోందని స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. సాంకేతిక బృందంతో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే ఎ.వి. రంగనాథ్ వైఎస్ఆర్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. పద్మావతి లేఔట్ పరిసర ప్రాంతాల్లో ఆయన భూకబ్జాలకు పాల్పడ్డారని స్థానికుల నుండి ఫిర్యాదులు అందాయి. దీనిపై హైడ్రా విచారణ చేపట్టనున్నట్లు చెప్పారు. ఆక్రమణలు నిజమైతే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానికులకు హామీ ఇచ్చారు.ఇకపోతే.. హైదరాబాద్ మహా నగరంలోని చెరువులు, స్థలాలు, పార్కులు కబ్జాకు గురి కాకుండా కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఈ సంస్థకు చట్టబద్ధత కల్పించింది. ఈ మేరకు గ్రేటర్‌తో పాటు ఓఆర్?ఆర్? వరకు ఉన్న 56 చెరువులు, కుంటలపై నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్-ఎన్?ఆర్?ఎస్సీ అధ్యయనం ఆధారంగా హైడ్రా ముందుకెళ్తుంది.

# కేసీఆర్ ను కటకటాల్లోకి పంపిస్తా...

మొదటి పేజి తరువాయి




జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను ఎప్పటికీ ముందుంటానన్నారు. ఎండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామని, నవంబర్ 30 తేదీలోగా మళ్లీ మంత్రి ఉత్తమ్ పర్యటించి ప్రాజెక్టులను పూర్తి చేసే చర్యలకు శ్రీకారం చుడతారన్నారు.గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు తెలుగు వారి ఖ్యాతిని చాటిచెప్పిన పివీ నరసింహారావు కరీంనగర్ జిల్లా వాసేనన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా యువత పోరాటాలు చేశారని,సోనియా గాంధీ నాడే ఈ గడ్డపై తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు.ఏపీలో పార్టీ నష్టపోయినా కూడా,తెలంగాణను ఇవ్వాలన్న సంకల్పంతో సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇచ్చిన హామీని నెరవేర్చడమేనాన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ ను రెండు సార్లు గెలిపించారు కానీ, ఇప్పటి వరకు ఈ గడ్డకు నిధులు ఏమైనా తెచ్చారా అంటూ సీఎం ప్రశ్నింశారు. కేసీఆర్ పదేళ్లలో అప్పులు చేశాడు కానీ, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిని మరచిపోయారన్నారు. సిరిసిల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం తాము వహించమన్నారు.గల్ఫ్ భాదితులకు తమ ప్రభుత్వం రూ. 5 లక్షలు అందించి, వారికి అండదండగా నిలుస్తుందన్నారు.కాంగ్రెస్ పాలన సాగింది 11 నెలలు అయినప్పటికీ, ఎన్నికలు రావడంతో కేవలం 4 నెలల పాలన సాగించినట్లుగా ప్రజలు భావించాలని సీఎం కోరారు. మాజీ కేసీఆర్ కు మెదడు దొబ్బిందని, బీఆర్ఎస్ పాలనలో దేశంలోనే రైతుల ఆత్మహత్యలలో తెలంగాణ రెండవ స్థానంలో ఉండేదని తెలిపారు. పదేళ్ల కాలంలో రుణమాఫీ మాటే లేకుండా చేశారని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల మేర రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వందేనన్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఇవన్నీ సహించలేక, నువ్వు దిగిపో దిగిపో అంటూ పాట పాడుతున్నారన్నారు. సోషల్ మీడియాలో సొల్లు మాటలు ప్రచారం చేస్తే వినే పరిస్థితిలో ప్రజలు లేరని,సరైన సమయంలో తమ పార్టీ కార్యకర్తలు వాటికి సమాధానం చెబుతారని సీఎం అన్నారు. పదేళ్ళు అధికారంలో ఉంటే ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగుల కోసం పలు జాబ్స్ నోటిఫికేషన్స్ విడుదల చేసి అక్షరాల 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు చూద్దాం కేసీఆర్ అంటూ సీఎం సవాల్ విసిరారు.కేసీఆర్.. తన ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటుంటే, కేటీఆర్ ఏమో జన్వాడలో బామర్దికి ఫామ్ హౌస్ లో కట్టించారన్నారు. కేటీఆర్ బావమరిది మాత్రం డ్రగ్స్ కేసులో చిక్కితే.. బీఆర్ఎస్ పార్టీ వారము, మమ్మల్ని పట్టుకోవద్దని బీఆర్ఎస్ నేతలు అంటున్నారన్నారు. వికారాబాద్ కలెక్టర్ పై దాడికి సంభందించి సీఎం మాట్లాడుతూ.. వంద మంది బీఆర్ఎస్ రౌడీలు కలిసి దాడికి పాల్పడి, చంపే ప్రయత్నం చేశారని, వారిపై కేసులు పెట్టడం తప్పా అంటూ సీఎం ప్రశ్నించారు.

# బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా

మొదటి పేజి తరువాయి



స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు.బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. రోడ్లపై గుంతలు పూడ్చడానికిరూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను తయారుచేస్తామని చెప్పారు. రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు.ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచర్ తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని చంద్రబాబు చెప్పారు. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందని తెలిపారు. ఈ బయోగ్యాస్ తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని చెప్పారు.గంజాయి, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని... దోషులకు శిక్ష విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 101 అన్న క్యాంటీన్లు ఉన్నాయని... భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లను ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పారు. బుక్ చేసుకున్న వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ వరదల సమయంలో రూ. 500 కోట్ల విరాళాలు వచ్చాయని... తమ ప్రభుత్వంపై నమ్మకంతో దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని చెప్పారు.

### మహిళలకే కాదు..

# వాలంటీర్లకు సంక్రాంతి కానుక..

మొదటి పేజి తరువాయి

ఎదుట ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎప్పటి నుంచి అమలు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నది సమావేశంలో చెప్పనున్నారు. ఆయన ఇప్పటికే అధికారుల నుంచి దీనిపై పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకుని ఉచిత బస్సు ప్రయాణాన్ని వీలయినంత త్వరగా అమలు చేయాలని నిర్ణయించారు.సంక్రాంతి కానుకగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ప్రతి పండగ రోజు ఒక సూపర్ సిక్స్ హామీని చంద్రబాబు అమలు చేస్తూ వస్తున్నారు. గత దీపావళి నాడు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అందచేశారు. ఉచిత గ్యాస్ పథకాన్ని శ్రీకాకుళం నుంచి అంటే ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభించిన చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మాత్రం రాయలసీమ నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిసింది. తన సొంత జిల్లా అయిన చిత్తూరు నుంచి ఈ పథకం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు.

# వర్మకే 'వణుకు' పుట్టిస్తున్న బాబు..

మొదటి పేజి తరువాయి

వర్మ అంటే ఈ గౌరవమే వేరే లెవల్లో ఉండే..కానీ ఇప్పుడు వర్మ అంటే వాడో ..... అనే పేరు తెచ్చుకున్నాడు. అవసరం లేని చోట తగువు పెట్టుకొని ఇప్పుడు అందరికి దూరం అయ్యాడు. చిత్రసీమలోనే కాదు రాజకీయాల్లో కూడా వేలుపెట్టి ఇప్పుడు కటకటాల పాలయ్యేందుకు సిద్ధమయ్యాడు.గత వైసీపీ , జగన్ అండ చూసుకొని చంద్రబాబు ,పవన్ కళ్యాణ్,నారా లోకేష్‌లపై ఏ రేంజ్‌లో రెచ్చిపోయాడో తెలియంది కాదు. జగన్ చెప్పిందల్లా చేసుకుంటూపోయి..ఇప్పుడు వరుస కేసులతో బిక్కుబిక్కుమంటున్నాడు. గత ఎన్నికలకు ముందు వ్యూహం సినిమా విడుదల సమయంలో రాంగోపాల్ వర్మ చంద్రబాబు కుటుంబాన్ని టార్గెట్ చేసి అనుచిత పోస్టులు పెట్టారు. చంద్రబాబు, నారా లోకేష్, బ్రాహ్మణిలతో పాటు పవన్ కళ్యాణ్ ఫోటోలను కూడా మార్ఫింగ్ చేసి ఆ ఫోటోలను రాంగోపాల్ వర్మ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇక ఆయన చేసిన అనుచిత పోస్టులకు సంబంధించి రాంగోపాల్ వర్మ పైన మద్దిపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. దీంతో పోలీసుల విచారణకు నాలుగు రోజుల సమయం కోరాడు వర్మ. తను సినిమా షూటింగ్లో బిజీగా ఉన్నానని తనకు నాలుగు రోజుల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసాడు.వర్మ విచారణకు హాజరు అయితే అరెస్టు చేస్తారని..ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం అవుతుంది. మరి వర్మ ను అదుపులోకి తీసుకుంటారో లేదో కానీ ఇప్పుడు కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ విషయంలో ఎదురు దెబ్బ తింటే మాత్రం ఖచ్చితంగా మరో చాయిస్ లేకుండా ఊచలు లెక్కబెట్టాల్సిందే. ప్రస్తుతం సోషల్ మీడియాను దుర్వినియోగం చేసిన వ్యవహారంలో హైకోర్టు కూడా చాలా సీరియస్ గా ఉంది. ఎవరికీ ముందస్తు బెయిల్స్ ఇవ్వడం లేదు. అరెస్టుల నుంచి రక్షణ కల్పించడం లేదు. ఈ కేసులో ఎంత పెద్ద వాడైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోర్ట్ చెపుతుంది. దీంతో వర్మ కు భయం పట్టుకుంది. ఎలాగైనా ముందస్తు బెయిల్ తెచ్చుకోవాలని గట్టిగా ట్రై చేస్తున్నాడు. ఏది ఏమైనప్పటికి జగన్ అండ చూసుకొని రెచ్చిపోయిన వారందరికీ 'బాబు' ఊ%రొ%పోయిస్తున్నాడు.

# చంద్రబాబు ఎఫెక్ట్..! ఇక రోడ్డెక్కితే బాదుడే?

కూటమి అధికారంలోకి రావడానికి వైసీపీ ఓటమికి పాడైన రోడ్లు కూడా కీలక పాత్ర పోషించాయి

దాంతో గుంతలు పూడ్చడానికి అన్నట్లుగా 850 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది

కార్లు బస్సులు కార్లు వంటి వాహనాలే పరిమితం చేద్దామని చంద్రబాబు



అమరావతి : ఏపీలో రోడ్లను బాగు చేయడానికి కూటమి ప్రభుత్వం కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని చూస్తోంది. వైసీపీ హయాంలో అయిదేళ్ల పాటు రోడ్లకు గుంతలు పడి అధ్వాన్నంగా మారాయి. ఈ రోడ్ల మీద ఎన్ని సెటైర్లు, ఎన్నెన్ని విమర్శలు ఎన్నెన్ని జోకులు అయినా రోడ్లు అలాగే ఉన్నాయి. ఒక విధంగా కూటమి అధికారంలోకి రావడానికి వైసీపీ ఓటమికి పాడైన రోడ్లు కూడా కీలక పాత్ర పోషించాయి. కూటమి ప్రభుత్వంలో రోడ్లు కూడా అలాగే ఉన్నాయి. మొత్తం రోడ్లను బాగు చేయించాలీ అంటే ఖజానాలో సొమ్ములు లేవు. దాంతో గుంతలు పూడ్చడానికి అన్నట్లుగా 850 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం ఆ పనులు సాగుతున్నాయి. అయితే ఇవి సరిపోవని అంటున్నారు. ఏపీ రోడ్లు నిర్మించాలంటే వేల కోట్లు ఖర్చు అవుతాయి. అందుకే చంద్రబాబు తన పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలతో ఒక ప్రతిపాదన పెట్టారు. ఏపీలోని రోడ్లను అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలకు ఇద్దామన్నది ఆ ప్రతిపాదన. ఆ విధంగా చేస్తే కనుక రోడ్లు బంగారంగా తయారు అవుతాయి. అయితే టోల్ ఫీజు చెల్లించాలి. కానీ ఇది కూడా కార్లు బస్సులు కార్లు వంటి వాహనాలే పరిమితం చేద్దామని చంద్రబాబు ప్రతిపాదిస్తున్నారు. ఇక బైకులు ట్రక్కులు, ట్రాక్టర్లు ఆటోలకు టోల్ ఫీజు ఉండదని చెబుతున్నారు. అంతే కాదు గ్రామాలలో మండలాలలో అసలు టోల్ ఫీజు అన్నదే ఉండదని మరో మినహాయింపు ఇచ్చారు చంద్రబాబు. ఇది పైలెట్ ప్రాజెక్ట్ గా గోదావరి జిల్లాల నుంచే స్టార్ట్ చేద్దామని ఆయన అంటున్నారు. అయితే ఈ విషయంలో ప్రజలను ఒప్పించాల్సింది ప్రజా ప్రతినిధులే అని బాబు అన్నారు. ఇది సమ్మతం కాకపోతే తనకేమీ అభ్యంతరం లేదు అని మళ్ళీ గుంతల రోడ్ల మీదనే తిరగాల్సి ఉంటుందని ఆయన అంటున్నారు. టోల్ ఫీజు అంటే ప్రజలలో అసహనం కనిపిస్తుంది అని అంటున్నారు. బస్సులకు టోల్ ఫీజు వేసినా అందులో ప్రయాణించేది సామాన్యులే కదా అని అంటున్నారు. వారి టికెట్ మీదనే ఆ భారం పడుతుందని అంటున్నారు ఇక కార్లు ఈ రోజులలో మధ్యతరగతి వారికీ ఉన్నాయని చెబుతున్నారు. లారీలకు టోల్ ఫీజు పెడితే వారు కూడా నిరసనలు వ్యక్తం చేస్తారు అని అంటున్నారు. ఇది వర్కౌట్ అవుతుందా అన్నది ఆలోచించాల్సిందే అని అంటున్నారు.

## పవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షునిగా దేవరకొండ అనిల్ కుమార్



హసన్ పర్తి మండలం నవంబర్ 21 జనం రిపోర్టర్: హనుమకొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ లిఫ్టింగ్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక పవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షులుగా దేవరకొండ అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ సందర్భంగా మాజీ కూడా డైరెక్టర్ పవర్ లిఫ్టింగ్ మాజీ జిల్లా ప్రెసిడెంట్ నన్నబోయిన రమేష్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా పవర్ లిఫ్టింగ్ కోచ్ - సెక్రెటరీ సంఘాల కమల్ పుష్ప గుచ్ఛములతో దేవరకొండ అనిల్ కుమార్ ను అభినందించారు పవర్ లిఫ్టింగ్ స్పోర్ట్స్ గేమ్స్ ను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా నుంచి బాల బాలికలను పవర్ లిఫ్టింగ్ గేమ్స్ నితన వంతుగా కృషి చేస్తానని జిల్లా ప్రెసిడెంట్ అయిన దేవరకొండ అనిల్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జోసెఫ్ జేమ్స్ దేవరకొండ అనిల్ కుమార్ కి అభినందనలు తెలిపారు

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి కి ఘన సన్మానం.



హసన్ పర్తి మండలం నవంబర్ 21 జనం రిపోర్టర్: అఖిల భారత పద్మశాలి హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్ జిల్లా కమిటీ పెద్దలు - వచ్చే ఎన్నికల్లో పద్మశాలీలు అన్ని పదవులకు పోటీ చేయాలి కులం తరపున అండగా ఉంటాం - కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ దంపతులను అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హనుమకొండ లోని చైర్మన్ ఝాన్సీ రాణి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో అఖిల భారత పదత్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం పూలమాల తో, శాలువాతో ఘనంగా సన్మానించి మార్కండేయ దేవుని ఫోటో ను బహుమానంగా అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి చైర్మన్ గా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ 35 ఏళ్ల కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అప్పగించిందని, చైర్మన్ పదవికి సహకరించిన మంత్రులకు,కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక అభినందనలు తెలిపి రైతుల సంక్షేమమే ధ్యేయంగా, సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు, ఇతర ఎన్నికలు జరిపే ఛాన్స్ ఉన్నందున పద్మశాలి ముద్దుబిడ్డలు చాన్స్ ఉన్న ప్రతి చోట వార్డు మెంబర్ మొదలుకొని, సర్పంచ్, ఎంపిటిసి, ఇతర పదవులకు కచ్చితంగా బరిలో నిలిచి పద్మశాలి లు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. పోటీ చేసే ప్రతి పద్మశాలి బిడ్డకు కులం అండదండలు ఎల్లవేళలా ఉంటాయని, వారి గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ ఆదివారం నిర్వహించే కార్తీక మాస వనభోజనాల కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకన్న, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్ నల్ల సత్యం, వెంగళ వేణుగోపాల్, యూత్ కమిటీ అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్,సత్పూరి సంతోష్, గైని సత్యనారాయణ, కుసుమ శ్యాంసుందర్, తుమ్మ రమేష్,మార్గం ఎల్లయ్య, గోలి రవి, సాదుల రాజలింగం, ఆడెపు విశ్వనాథ్, చేరాల చంద్రమోహన్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో
## దివ్యాంగునికి బర్త్ సర్టిఫికెట్ అందజేత



పొదిలి /నవంబర్ 21(జనం రిపోర్టర్): ప్రకాశం జిల్లా పొదిలి మండలం కంబాలపాడు వాస్తవ్యులు యుద్ధం వెంకటేశ్వర్లు %o/శీ% ఆదినారాయణ ఇతను 60 శాతం దివ్యాంగుడు ఇతను 2019 న ఒంగోలు %ఖ ఎ ఎ% ప్రైమరీ స్కూలులో చదువుకుంటున్నాడు ఇతను ఒంగోలు సంతపేటలో బాలుర వసతి గృహంలో ఉండి చదువుకుంటున్నాడు ఇటీవల వసతి గృహం నిర్వాహకులు ఇతనిని బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని చెప్పగా ఒంగోలులో సంబంధిత ఆఫీసుకు వెళ్లి అడుగగా నోటరీ కావాలని మరియు ఇతర అభ్యంతరం పెట్టి మూడు నెలల నుండి తిప్పుకుంటూ ఉన్నారు ఏం చేయాలో అర్థం కాక ఉన్న పరిస్థితుల్లో ఒక నెల క్రితం అదే బాలుర వసతి గృహానికి చాపలు వాటర్ బాటిళ్లు అందడానికి అప్పటి ఫౌండేషన్ వారు వెళ్ళగా వాళ్ళ ఫోన్ నెంబర్ తీసుకొని బాలుడి తల్లిదండ్రులు ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు గారిని కలువగా తను పొదిలిలోనే ఒక వారంలో బర్త్ సర్టిఫికెట్ తెప్పించి ఈరోజు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది యుద్ధం వెంకటేశ్వర్లు దివ్యాంగుడి చదువుకు సహాయపడిన ఆంజనేయులు గారిని బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది .

## చుక్కా రామయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చీఫ్ విప్



హసన్ పర్తి మండలం నవంబర్ 21 జనం రిపోర్టర్: ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన మహనీయుడు చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని వారి నివాసంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. బొకేనందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆరోగ్య వివరాలు ఆరా తీశారు.ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని, మీరు ఇచ్చిన స్ఫూర్తితో ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగుతామని ఆయనతో అన్నారు. చుక్కా రామయ్య ని కలిసిన వారిలో దూలం వెంకన్న, విజయ్ ఉన్నారు

## హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



గుడిబండ నవంబర్ 21:జనంరిపోర్టర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం వారు గుడిబండ మండలం హిరేతూర్పి గ్రామంలో గుడిబండ పి.హెచ్.సి. సహకారంతో గుండమల పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డా. శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా ఈ వైద్య శిబిరం గురించి గుండుమల పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత,పరిశుభ్రత,పరిసరాల,పరిశుభ్రత పాటించాలని సూచించారు.డి.ఆర్.పి.రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ అలాగే హెచ్. ఐ. వి. ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.అలాగే నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అలాగే జోనల్ సూపర్ వైజర్ వెంకట్ టి.బి. గురించి అవగాహన కల్పిస్తూ అలాగే టి.బి.యొక్క లక్షణాలు గురించి అవగాహన కల్పించారు అలాగే హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారిని వివక్షత కి గురిచేయకూడదని తెలియజేశారు.ఎమ్.ఎల్.హెచ్.పి. హేమలత,ఏ.ఎన్.ఎమ్.సావిత్రమ్మ మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే వారి పౌష్టికాహారం గురించి మరియు బి.పి.మరియు షుగర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ అవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గుండుమల పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ నాయక్, ఎం.ఎల్.హెచ్.పి. హేమలత, ఏ.ఎన్.ఎం.సావిత్రమ్మ,డి.ఆర్.పి.రమేష్ యాదవ్,జోనల్ సూపర్ వైజర్ వెంకట్,లింక్ వర్కర్స్ సరితమ్మ ,బషీరూన్,గౌరమ్మ,ఆశా వర్కర్లు అనిత,సాకమ్మ అంగన్వాడీ వర్కర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మా నియోజకవర్గాలకు ఎప్పుడు పంపిస్తారో

అధినాయకుడి మాటకోసం ఎదురు చూస్తున్న మాజీ వైసీపీ ఎమ్మెల్యేలు

గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి అభ్యర్థులు మార్పే ఒక కారణమా ?

గత తప్పులను వైసీపీ అధిష్టానం సరిదిద్దుకుంటుందా

వై పాలెంలో మాజీ మంత్రి సురేష్ కు సిక్కువచ్చే అవకాశం

కందుకూరుకు బుర్రా కనిగిరికి దద్దాల ఫిక్స్

కార్యకర్తలను మమేకం చేసుకోని పార్టీ పూర్వ వైభవానికి కృషిచేస్తున్న దద్దాల

గిద్దలూరులో పోరాడిన కుందూరు

ఎన్నుపోటుదారులతో కనిగిరిలో ఓటమి చెందిన దద్దాల



(కనిగిరి నవంబర్ 21 జనంరిపోర్టర్ ): గత ఎన్నికలో వారి వారి స్వంతనియోజకవర్గాలలో గెలిసే సత్త ఉన్నప్పటికీ అక్కడ ఎమ్మెల్యేలుగా ఉన్న నాయకులు కొందరు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాటను కాదనలేక ఒంగోలు పార్లమెంట్ పరిధిలో కొందరు నియోజకవర్గాలు మారవలసి వచ్చింది.మార్పు చేసిన ఒక యర్రగొండ పాలెం మినహా గిద్దలూరు, మార్కాపురం, నెల్లూరు పార్లమెంట్ లో ఉన్న కందుకూరు నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. వీరు ఓటమికి నియోజకవర్గాల మార్పే కారణమని అప్పట్లో విశ్లేషకులు భావించారు. అంతే కాదు అది అక్షర సత్యమని చెప్పాలి. అయితే గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్పు చెందిన వారు మళ్ళి వాల్ల స్వంత నియోజకవర్గాలకు వెళ్ళేందుకు సుముఖత వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటి నుండే వారి వారి పాత నియోజకవర్గాలలో పార్టీ క్యాడర్ కాపాడుకునేందుకు ముందడుగు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. తమ అదినాయకుడి మాట కోసం వెయిట్ చేస్తున్నారు. ఇక వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాటే తరువాయి. గిద్దలూరు నియోజకవర్గంలో 2019లో జిల్లాలోనే బంపర్ మెజారిటీతో గెలిసిన అన్నా రాబాబును గత ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గానికి మార్చారు. మార్కాపురంనియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న కుందూరునాగార్జునరెడ్డిని గిద్దలూరు మార్చారు, అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ ను కొండెపి మార్చారు, అక్కడ కొత్త అభ్యర్థి చంద్రశేఖర్ ను దింపారు,కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ ను కందుకూరుకు పంపారు ఇక్కడ హనుమంతుని పాడు జడ్పిటిసి కనిగిరి ప్రాంత వాసిఅయిన దద్దాల నారాయణ యాదవ్ ను పోటీచేయించారు. అయితే యర్రగొండ పాలెం మినహా గిద్దలూరు, మార్కాపురం, కొండెపి, కందుకూరు నాలుగు నియోజకవర్గాలలో వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. కందుకూరు మన పార్లమెంట్ కాకపోయినప్పటికి దాని గురించికూడ చర్చించవల్సిన అవసరంఉందని చెప్పాలి. గిద్దలూరు, మార్కాపురం, వైపాలెం, కనిగిరి నియోజకవర్గాలకు పాత నాయకులు వచ్చేందుకు సిద్దమైనట్లు తెలుస్తుంది. అయితే వైపాలెం ప్రస్తుతం వైసీపీ అభ్యర్థి అక్కడ ఎమ్మెల్యేగా టి. చంద్రశేఖర్ గెలుపొందారు.కాని కొత్త వ్యక్తి కావడం పార్టీ అధికారంలో లేక పోవడంతో అక్కడ ఆయనకు కొంత ఇబ్బందనే చెప్పాలి. కాబట్టి ఆదిమూలపు సురేష్ కు ఎక్కడకు వెళ్ళేందుకు వీలు కావచ్చుకాని ప్రెజెంట్ ఎమ్మెల్యే ఉండగా సురేష్ ను అక్కడకు పంపుతారా లేదా అనేది అనుమానమే. ఇక గిద్దలూరు, మార్కాపురం విషయానికి వస్తే వారి ఇద్దరికీ ఇబ్బందే లేదు అధిష్టానం అనుగ్రహించడమే ఆలస్యం. ఎందుకంటే గతంలో అన్నా రాంబాబు పార్టీ క్యాడర్ ను కాపాడబట్టే మొన్న కుందూరు నాగార్జున రెడ్డి గెలుపు అంచుల వరకు వచ్చారని చెప్పాలి. ఇక కనిగిరి విషయానికి వస్తే బుర్రా మధుసూదన్ యాదవ్ రావాలనుకున్న ఆయన ఆశయం నెరవేరక పోవచ్చు ఎందుకంటే ఆయన సామాజిక తరగతికి చెందిన వ్యక్తే దద్దాల నారాయణ యాదవ్ ఇక్కడ ఇంచార్జి ఉండటం వలన దద్దాలకే ఎక్కువ చాన్స్ ఉంది. ఎందుకంటే కందుకూరు నియోజకవర్గం నెల్లూరు పార్లమెంట్ కనిగిరినియోజకవర్గం ఒంగోలు పార్లమెంట్ కావడం వలన సామజిక కోణంలో సూచుకున్న దద్దాల నారాయణ యాదవ్ కే అధిష్టానం జై కొట్టవచ్చు. మొన్న ఎన్నికల్లో దద్దాల నారాయణ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని అనుకున్నారు కొందరు. కాని సొంత పార్టీ వారే ఎన్నుపోటు పొడిచి ఆయనను ఓడించారనేది అధిష్టానానికి కూడ తెలుసు. అందుకు నిదర్శనం నియోజకవర్గంలో సుమారు 10వేల వరకు క్రాసింగ్ ఓటింగ్ జరిగిందంటే అక్కడే పార్టీ క్యాడర్ చెయ్యలేదని తెలిసి పోతుంది. దద్దాల ఓడిపోయినప్పటికి అవి మనసులో పెట్టుకోకుండా అందరిని కలుపుకొని పోతున్నాడు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలుకు అండగా ఉంటూ అందరి మన్నలను పొందుతున్నాడు. అందువల్ల ఇక్కడ దద్దాల నారాయణ యాదవ్ కందుకూరులో బుర్రా మధుసూదన్ యాదవ్ ఫిక్స్ అని చెప్పవచ్చు

## మోటార్ వైండింగ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలపై
## విద్యార్థులుకు అవగాహన



గుడిబండ నవంబర్ 21,జనంరి పోర్టర్: సత్య సాయి జిల్లా గుడిబండ మండలం కేంద్రంలో ఉన్న పీ.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిబండ విద్యార్థుల పరిశ్రమ సందర్శన స్థానిక పీ.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిబండ నందు చదువుతున్నటు వంటి 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా గుడిబండలో గల శ్రీ మైలార లింగేశ్వర ఇంజినీరింగ్ వర్క్స్ ను సందర్శించాడు.ఈ సందర్శణలో ఎలక్ట్రానిక్స్,హార్డ్ వేర్ కిసంబంధించి నటువంటి విషయాలను తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు మోటార్ వైరింగ్ పనిచేయు విధానం,రిలే అప్లికేషన్స్,మోటార్ వైండింగ్ అయ్యే విధానము గురించి తెలుసుకున్నారు.అనంతరం బోరు బావి నుండి నీరు బయటికి వచ్చు భౌతిక సూత్రాలు గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో,పాఠశాల,ప్రధానోపాధ్యాయులు,ఎ.గోవిందప్ప,పి.డి.సాయికృష్ణ, పి ఈ.టి.అజారుద్దీన్ ఒకేషనల్ విద్య టీచర్లు భాగ్యలక్ష్మి,సుష్మ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వాలంటీర్లను కొనసాగించాలని పొన్నూరులో ఆందోళన




పొన్నూరు నవంబర్ 21. జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించి పెండింగ్ జీతాలు అందించాలని గురువారం పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్లో వాలంటీర్లు ఆందోళన చేపట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం వాలంటీర్లను కొనసాగించి రూ10వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ,వాలంటీర్ల రాష్ట్ర కార్యదర్శి జంగాల చైతన్య ,పొన్నూరు వాలంటీర్ల అధ్యక్షురాలు మహేశ్వరి, ఏఐటియుసి కార్యదర్శ ఆరేటి రామారావు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన
### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ నవంబర్ 21: శేరిలింగపల్లి"ఎస్ ఎం ఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కొండాపూర్ మసీద్ బండ"హైదరాబాద్ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఏరియాలో రాహుల్, అర్మేంద్ర కుమార్, మనీష్, అనే భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్టర్ శివ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది... వాళ్లకు గత సంవత్సరం 2023 డిసెంబర్ నెల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ ఏదోరకంగా మభ్యపెడుతూ కార్మికులను పంపించేవారు...కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి భవన నిర్మాణ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి భవన నిర్మాణ కార్మికులకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, ఎస్ఎంఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ శివ తో, మాట్లాడి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికులకు రావలసిన మొత్తం వేతనం 85000/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాపిత ఆందోళన
### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
### కూకట్ పల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ నవంబర్21: జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూలి, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్)అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని అండగా ఉంటుందని అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ లో హజరత్ జిందా షా
## మదర్ దర్గాలో ఘనంగా ఉర్స్ ఉత్సవాలు



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ నవంబర్ 21: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ నగర్ వాసులు చోటు బాబా ఆధ్వర్యంలో హజరత్ జిందా షా మదర్ దర్గాలో జరిగిన 16వ ఉర్సు ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ-కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల వెంకటేష్, మధుసూదన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల జనాభా ఆధారంగా వాటా అమలు చేసి
## బీసీలకు సామాజిక న్యాయం చెయ్యాలి




హసన్ పర్తి మండలం నవంబర్ 21 జనం రిపోర్టర్: హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసులో భూసాని వెంకటేశ్వర రావు ఐఏఎస్ రిటైర్డ్ చైర్మన్ తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యంలో , తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో బహిరంగ విచారణ లో హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు వీరబోయిన తిరుపతి తెలంగాణ బీసీ డెడికేటెడ్ కమిషన్ దృష్టి కి తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర సభ్యులు తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల జనాభా ఎక్కువ ఆ జనాభాకు తగ్గ రాజకీయ వాటా అమలు కావడం లేదు , బీసీ బిడ్డలకు రాజకీయంగా ఉద్యోగపరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీల ఆర్థిక రాజకీయ సామాజిక దృక్పథం ఆధారంగా బీసీ లో ఏ బి సి డి లో ఎవరిని ఎక్కడ ఉంచాలో దాని పరంగా నిర్ణయం చేయాలని, అదేవిధంగా బిసి-డి, బీసీ-బి లో ఎక్కువ కులాలు ఉన్నాయి జనాభా ఎక్కువ ఉన్నారు వారి జనాభాకు తగ్గ వాటా దక్కడం లేదు ఓవరాల్ గా బీసీ లందరికీ అన్యాయం జరుగుతుంది. ఆటు దేశాభివృద్ధిలో గాని , ఇటు రాష్ట్ర అభివృద్ధిలో గాని ఎక్కువ జనాభా ఉన్న బీసీల భాగస్వామ్యం ఉందని , అలాంటి బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని , జనాభా ప్రాతిపదికన ప్రతి వాటా బీసీలకు దక్కాలని వీరబోయిన తిరుపతి ,తెలంగాణ బీసీ డిడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వరరావు నుకోరారు, ఈ న్యాయబద్ధమైన డిమాండ్ ను సామాజిక కోణంలో తెలంగాణ డెడికేటెడ్ కమిషన్ తక్షణమే ఈ ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు.

## ఎల్లాపూర్ గ్రామంలో
## సిపిఐ పార్టీ కార్యాలయమునకు భూమి పూజ




హసన్ పర్తి మండలం నవంబర్ 21 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ కార్యాలయమునకు తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి తక్కల్లపెల్లి శ్రీనివాసరావు, అనుమకొండ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురైనటువంటి అంగడి భూమిని, కలిగిరి బంగ్లా, చేపల కేంద్రాలను ప్రభుత్వం చొరవ తీసుకొని భూకబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి అధ్యక్షోపా న్యాసము చేస్తూభారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26కు పూర్తి చేసుకుంటుందని, జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా ,సామాజిక న్యాయం ,లౌకికవాదం ,ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, దున్నేవాడికి భూమి దక్కాలని భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలఎకరాల భూములను, వేలాది గ్రామాల ను విముక్తి చేసిన చరిత్ర సిపిఐ ఘనతయని అన్నారు. వామపక్ష ఐక్యత పోరాటాలను ఉధృతంచేస్తూ లౌకిక ప్రజాస్వామ్యక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, కర్రే బిక్షపతి, నేదునూరి జ్యోతి, నేదునూరిరాజమౌళి ,అదిరి శ్రీనివాస్ ,మోతే లింగారెడ్డి ,మెట్టు శ్యాంసుందర్ రెడ్డి,మద్దెల ఎల్లేష్ ,మునిగాల బిక్షపతి ,మాలోపు శంకర్ నాయక్ ,కర్రే లక్ష్మణ్ ,దోమ రాకేష్ ,రేణి కుంట్ల దుర్గాప్రసాద్ మధున ,జ్యోతి ,సాంబరాజు యాదవ్ ,బుచ్చిరెడ్డి ,సుధాకర్ ,వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచురామకృష్ణారెడ్డి ,నేదునూరిసాంబయ్య షేక్ బాబ్ కొత్తగట్టు శ్యాంసుందర్, ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర సదానందం గ్రామ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 22 - నవంబర్ - 2024

# విజయవంతమైన రక్తదాన శిబిరం




ఆత్మకూరు వనపర్తి నవంబర్ 21 జనం రిపోర్టర్: ఆత్మకూరు పట్టణంలోని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్య సాయి బాబా మందిరంలో భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల్లో సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి యువజన విభాగం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పట్టణ పరిసర గ్రామాల యువకులు శ్రీ సత్య సాయి బాబా భక్తులు పాల్గొని స్వచ్ఛంద రక్తదానం చేశారు . ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రతి సంవత్సరము శ్రీ సత్య సాయి సేవ సమితి యువజన విభాగము ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని ఆపద సమయంలో రక్తదానం చేయుటకు సిద్ధంగా ఉండాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని 18 సంవత్సరాలు గల యువతి యువకులు కనీసం 45 కిలోల బరువు ఉన్న ఆరోగ్యవంతులు రక్తదానం చేయుటకు అర్హులు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరము నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని రక్తహీనతతో బాధపడుతున్న తల సేమియా బాధితులకు ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న వారికి గర్భిణీలకు అనారోగ్య కారణంగా ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్స చేయించుకుంటున్న బాధితులకు రక్త నిధి కేంద్రాలలో సరైన రక్త నిలువలు లేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్న ప్రాంతాలలో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం చేయాలని రక్తదానంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి అభినందిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ వేణుగోపాల్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ రఘు ముఖేశ్వర్ వై తిప్పారెడ్డి రవీందర్ రెడ్డి రామకృష్ణ రమేష్ నవీన్ నరసింహులు డాక్టర్ నాగరాజ్ కే వాణి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లక్ష్మీపతి మహమూద్ రమేష్ గంధం లక్ష్మి అలీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్




అమరచింత వనపర్తి నవంబర్ 21 జనం రిపోర్టర్: ప్రజాస్వామ్య పద్ధతిలో లగచర్ల బాధితులను నేడు వామపక్షాలు పరామర్శించడానికి వెళ్తున్న కార్యక్రమానికి ఆటంకం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు దిగడం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీఎస్ గోపి అన్నారు. లగచర్ల ఘటనను నిరసిస్తూ వామపక్ష పార్టీలు చలో లగచర్లకు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం అమరచింత ఎస్సై సురేష్ సిపిఎం పార్టీ నాయకులను అదుపులోకి ఈ సందర్భంగా జీఎస్ గోపి మాట్లాడుతూ అక్కడ జిల్లా కలెక్టర్ ముందస్తుగా బందోబస్తు లేకుండా నేరుగా భూసేకరణకు వెళ్లడంతో ఆగ్రహించిన బాధితులు తమ నిరసనను తెలియజేసే క్రమంలో కొంతమంది కలగజేసుకొని కలెక్టరు పై దాడికి పాల్పడ్డారని దానికి సంబంధం లేనివ్యక్తులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం కరెక్టు కాదని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు మార్కెట్ రేట్ కంటే మూడు రేట్లు అధిక రేటు చెల్లించి భూమి తీసుకోవాలని డిమాండ్ చేశారు2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధితులకు భూమికి భూమి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వడంతో పాటు. మార్కెట్ రేట్ కంటే మూడు రేట్లు అధికంగా భూమి ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు సరికాదని వారు ఖండించారు. అరెస్టు అయిన వారిని సిపిఎం నాయకులు ఆర్ ఎన్ రమేష్ ఎస్ అజయ్ ఉన్నారు.

## ఖో ఖో శిక్షణ శిభిరాన్ని సందర్శించిన బిజెపి రాష్ట్ర నేత



అమరచింత మక్తల్ వనపర్తి జిల్లా నవంబర్ 21 జనం రిపోర్టర్: తెలంగాణ రాష్ట్రానికి చెందిన 43వ జాతీయ ఖో ఖో బాల బాలికల శిక్షణ శిబిరాన్ని గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి సందర్శించారు. ఫిజికల్ డైరెక్టర్ శ్రీ డి.రూపా ఆధ్వర్యంలో 10 రోజులపాటు జరుగుతున్న శిక్షణలో భాగంగా శ్రీ గోపాలం ఆహ్వానం మేరకు మక్తల్ మండలం కర్ని గ్రామానికి వెళ్లి క్రీడాకారిణులను ప్రోత్సహించారు.మీరు ఇలాగె కష్టపడి కన్న తల్లి తండ్రులకు, గురువులకు, మన తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకరావాలని కోరుతూ, రోజూ వారి ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ.25,000/- రూపాయల విరాళాన్ని ఫిజికల్ డైరెక్టర్ శ్రీ డి.రూప కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిభిరం నిర్వాహకులు శ్రీ గోపాలం మక్తల్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీ చిట్యాల లక్ష్మన్ సూపర్ మార్కెట్ నిర్వాహకుడు శ్రీ రఘు ప్రసన్న భట్ , కేరళ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రమేష్ విద్యాకమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

# ఆస్తికోసం మామను హత్య చేసిన అల్లుడు



రేపల్లె నవంబర్ 21 జనం రిపోర్టర్ : ఆస్తికోసం మామను కడతేర్చిన అల్లుని ఉదంతో నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం కల్లిపాలెం శివారు కోనఫలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కోన పలం గ్రామంలో నివాసముంటున్న అడుసు మళ్ళీ కుటుంబరావు 50 ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య మనస్థాపన రావడంతో భార్యాభర్తలు ఇరువురు వేరువేరు గ్రామాల్లో నివసిస్తున్నారు. కుటుంబరావు తన ఇద్దరు కుమార్తెలను పెంచి పెద్ద చేసి ఇరువురికి వివాహాలు జరిపించారు. ఈ క్రమంలో కుటుంబరావు తనకున్న చిన్నపాటి ఇల్లు కొద్దిగా పొలం ఉండగా వాటిని విక్రయించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు విషయం తెలుసుకున్న రేపల్లె మండలం గాజువారిపాలెం కు చెందిన రేపల్లె బాలకృష్ణ బుధవారం కొనఫలం వెళ్లి తన మామతో ప్రతినెల 4000 రూపాయలు ఇస్తామని వాటితో జీవనం కొనసాగించాలని అమ్మిన ఆస్తిని తనకు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదే రోజు రాత్రి కుటుంబరావుకు మద్యం విపరీతంగా తాగించి హతమార్చినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు గురువారం ఉదయం మృతుడు కుటుంబరావు తమ్ముడు సాంబశివరావు వెళ్లి చూడగా అప్పటికే కుటుంబరావు మృతి చెందినట్లు స్థానికులు తెలియజేయడంతో ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వం తరలించారు. మృతికి గల కారణాలను పరిశీలన చేస్తున్నామని సీఐ సురేష్ బాబు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు

# వెల్లలూరు పాఠశాల తనిఖీ



పొన్నూరు /నవంబర్ 21(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదుల కు వెళ్లి విద్యార్థుల విద్యాసనా అభివృద్ధి ప్రతిభను పరీక్షించారు. పదవ తరగతి గణిత శాస్త్రం పై విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగారు. ఈ ఏడాది పది పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# గణిత దర్పణం' ఆవిష్కరణ

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో ప్రత్యేక పరిశోధనా సంచిక 'గణితదర్పణం' ఆవిష్కరణ




**బాపట్ల /నవంబర్ 21(జనం రిపోర్టర్):** బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల వాసులైన ప్రముఖ గణిత శాస్త్రవేత్తల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ స్థాయిలో గణిత శాస్త్ర పరిశోధనా రంగంలో అనుపమాన ఖ్యాతిని సముపార్జించిన డా.కొమరవోలు చంద్రశేఖరన్ మరియు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణిత శాస్త్ర విభాగాధ్యక్షులుగా ముప్పైయి సంవత్సరాలకు పైగా ఎనలేని సేవలు అందించినటువంటి డాక్టర్ నాగళ్ళ ప్రభాకరరావు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణితశాస్త్ర విభాగం వారు గణిత దర్పణం అనే ఒక ప్రత్యేక పరిశోధనాసంచిక ను ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలనంతో శుభారంభమైన ఈ కార్యక్రమంలో డా.కొమరవోలు చంద్రశేఖరన్ సంక్షిప్త జీవిత చరిత్ర ను కుమారి కె. సునీత, డా.నాగళ్ళ ప్రభాకర్ రావు సంక్షిప్త జీవిత చరిత్రను కుమారి అయ్.రాజేశ్వరి మరియు లిగణితశాస్త్ర విభాగం సాధించిన విజయాలని యస్. వి. వాసవి తెలియజేశారు. తదుపరి గణిత శాస్త్ర విభాగాధ్యక్షులు డా.కె.వి.యల్.ఎన్.ఆచార్యులు మాట్లాడుతూ గణిత శాస్త్ర పరిశోధన రంగంలో అద్భుతమైన పరిశోధనా ఫలాలను అందించిన డా.కొమరువోలు చంద్రశేఖరన్ ని ,ఎందరో విద్యార్థుల భవిష్యత్తులకు బంగారు బాటలు వేసిన డాక్టర్ నాగళ్ళ ప్రభాకర్ రావు ని స్మరించుకోవటం తమ విద్యుత్ ధర్మంగా భావిస్తున్నామని అన్నారు . సాంకేతిక విద్యార్థులకు ఉపయుక్తమయ్యే అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయటం లో తమకు అన్నివిధాలు గా సహకరిస్తున్నటువంటి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం కు మరియు వెన్నంటే ఉంటూ తగిన సూచనలతో మంచి ప్రోత్సాహాన్ని అందిస్తునటువంటి కళాశాల ప్రిన్సిపాల్ డా.నజీర్ షేక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.నజీర్ షేక్ మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ హోదాలలో తమ అమూల్యమైన సేవలను అందించినటువంటి మాన్యులు డాక్టర్ నాగళ్ళ ప్రభాకర్రావు ని , అంతర్జాతీయ గణిత శాస్త్ర పరిశోధనలో దిట్ట డాక్టర్ కొమరవోలు చంద్రశేఖరన్ ని కొనియాడారు. గణిత దర్పణ సంచిక ను ప్రచురించటానికి కృషి చేసిన గణిత శాస్త్ర అధ్యాపకులందరికీ తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సంచిక ఆవిష్కరణ లో పాల్గొన్న లిబాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల నేల ఎంతో విశిష్టమైనదని ఎందరో విజ్ఞాన శాస్త్రవేత్తలకు నెలవని తెలుపుతూ, సాంకేతిక విద్యార్థులు అకుంఠిత దీక్షతో విద్యను అభ్యసిస్తూ, ఉన్నత శిఖరాలను చేరాలని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్-1 దొప్పలపూడి రామ మోహన రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణిత శాస్త్రం పై ఎక్కువ మక్కువను పెంచుకోవాలని,గణిత శాస్త్రంలో మంచి పట్టు ను,ప్రావిణ్యాన్ని సంపాదించగలిగినప్పుడు ఏ రంగంలోనైనా తప్పక రాణించగలరని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్-2 గెల్లి దిలీప్ కుమార్ మాట్లాడుతూ గణిత శాస్త్ర విభాగం వారు విలక్షణమైనటువంటి గణిత సంచికను వెలువరించటం చాలా ఆనందంగా ఉందని, గణిత శాస్త్ర పరిశోధనలో రాణించినటువంటి ప్రముఖులను గుర్తు చేసుకోవటం మంచి సంప్రదాయమని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని,విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే విభిన్న కార్యక్రమాలు మరెన్నో చేయ్యాలని , వాటికీ తమ సహకారం తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ గణిత దర్పణం సంచికను గణిత శాస్త్ర విభాగం వారు ప్రచురించటం పట్ల గణిత శాస్త్ర అధ్యాపకులకు తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ తమ సోదరులు, పూజ్యులు డా. నాగళ్ళ ప్రభాకర రావు ని స్మరించుకోవడం చాలా సంతోషం గా ఉందని,ఈ కార్యక్రమాన్ని చేసినటువంటి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం కు మరియు గణిత శాస్త్ర విభాగం వారికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గణిత శాస్త్ర సీనియర్ అధ్యాపకులు కరుణాకర్ నిర్వహించారు. డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

# 25న వాయుగుండం



రేపల్లె నవంబర్ 21 జనం రిపోర్టర్ : ఏపీలో దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల మీదుగా గురువారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్యదిశగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలో 23 నాటికి అల్ప పీడనంగా మారనుం దని పేర్కొంది. 25 నాటికి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతంలో వాయు గుండంగా మారుతుందని అధికారులుతెలిపారు దీని ప్రభావంతో 25 నుంచి దక్షిణ కోస్తా,రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. తుఫాను హెచ్చరికలతో నియోజకవర్గంలోని రైతాంగం ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని ఉన్నారు. నియోజకవర్గంలో ముందుగా వేసిన వరి పంట పొలాలు కోతకు వచ్చాయి. కోత కోయడానికి సిద్ధంగా ఉన్న పొలాల రైతులు వర్షం వస్తే ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కొద్దిగాలు వేచిన వర్షం కురిసిన పండిన పంట నేలపై పడుతుందని మొలక వచ్చి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు ఈ తుఫాను రాకుండా ఉంటే ఎంతో కొంత దాన్యం ఇంటికి చేరుతుందని రైతాంగం ఆశిస్తూ ఉన్నారు.

# టీడీపి సభ్యత్వ నమోదు పూర్తి చెయ్యాలి



రేపల్లె నవంబర్ 21 జనం రిపోర్టర్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు ప్రతి కుటుంబానికి చేరేలా చొరవ తీసుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత నమోదుతో కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక అతిపెద్ద రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు డిసెంబర్ 31 లోగా నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి సభ్యత్వాన్ని నమోదు చేయాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. రూ.100 రూపాయల సభ్యత్వ నమోదుతో రూ .5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు పార్టీ సభ్యత్వంతో బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. సహజ మరణనికి రూ .10 వేలు భీమ సౌకర్యం ఉందన్నారు. గతంలో కంటే అధికంగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్తకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురళీధర్ రావు, పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు, సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, సూర్య రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్డిటి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ




గుడిబండ నవంబర్ 21 జనం రిపోర్టర్: మండల పరిధిలోని ముత్తుకూరు. కేకే పాళ్యం, గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్దనకుంట 17, కే.కే పాళ్యం 12సైకిల్ గ్రామాలలో చదువుతున్న 7, 8 ,9వ తరగతిలకు బాల బాలికలుకు ఆర్డిటి సంస్థ విద్యార్థులు మంచి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని దృఢకల్పంతో ఆర్డిటి సంస్థ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సైకిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు పేదలకు ఆర్థికంగా అండగా నిలిచినందుక ఆర్.డి.టి సంస్థకు మాప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రమంలో, కో-ఆప్షన్ నెంబర్ షబ్బీర్,పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధం అయ్యేందుకు మెటీరియల్ కోసం 6000 రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, ఏరియా టీం లీడర్,మీనాక్షి ,స్థానిక సర్పంచ్ జగదాంబకృష్ణప్ప,హెచ్.ఎం పోతిరెడ్డి ఉపాధ్యాయులు సిబ్బంది.విద్యార్థులు కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## మానవ సేవే-మాధవ సేవా.. బొప్పన రాధమ్మ



**చింతలపూడి /నవంబర్ 21(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం పల్లి శ్రీను ఎస్ . సీసీ.ఎల్ ఆధ్వర్యంలో బట్టువారిగూడెంకి చెందిన పోతారలంక వెంకటేశ్వరరావు అను వారికి 174 వ వీల్ చైర్ అందించటం జరిగింది. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు %ఊ% యూనిట్ ఇంచార్జ్ తాటి అప్పారావు,(రిక్వెస్ట్ పెట్టిన వారు) మండల రైతు ఉపాధ్యక్షులు హెచ్చు యోహాను,బీసీ నాయకులు రామరావు,పోతారలంక మురళీ,వెంకట రాజు,యూత్ లీడర్స్ రంగారావు, శేఖర్,రాము తదితరులు పాల్గొన్నారు



## అక్రమంగా పెరుముడి వద్ద ఇసుక తవ్వితే చట్టపరమైన చర్యలు



రేపల్లె నవంబర్ 21 జనం రిపోర్టర్ : రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో కృష్ణా నది ఒడ్డున ఇసుక అక్రమంగా తోవ్వుతున్నారని వచ్చిన సమాచారం మేరకు రేపల్లె మండలం తాసిల్దార్ వారు రెవెన్యూ సిబ్బందితో మరియు రేపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ వారు ఆరు సిబ్బందితో విచారణ చేయగా పెనుమూడి గ్రామంలో బోట్లతో ఇసుక తీసే వారిని పిలిపించి విచారణ చేయగా వారు కృష్ణా నదిలో చేపలు పడుతూ జీవనం సాగించామని మరియు తమ అవసరాలకు చుట్టుపక్కల గ్రామాల వారికి ఇసుకను కృష్ణా నదిలో బకెట్లతో తీసి ట్రాక్టర్ 500 రూపాయల చొప్పున ఇస్తామని తెలియజేసి అన్నారు. అంతేగాక మేము పక్క మండలాల వారికి విక్రయించట్లేదని విచారణ సమయంలో తెలియజేసి ఉన్నారు. ఇది నా జీవన ఉపాధిగా ఉన్నదని ఇది లేకపోతే మేము జీవించటం కష్టంగా ఉంటుందని పై ఉన్నత అధికారులకు తెలియజేస్తామని తెలియజేసి ఉన్నారు. శ్రీయుత తాసిల్దార్ రేపల్లె వారు ఇక్కడ ఎలాంటి ఇసుక తీయటానికి పర్మిషన్ లేదని అక్రమంగా ఇసుక నదిలోంచి తీసి అమ్మిన ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోటు యజమానులకు తెలియజేసి ఉన్నారు.

## కాకుమాను పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి ఎస్ పి



(కాకుమాను నవంబర్ 21 జనం రిపోర్టర్): కాకుమాను పోలీస్ స్టేషన్ ను గురువారం గుంటూరు సౌత్ సబ్ డివిజనల్ డి.ఎస్.పి, పి.మల్లికార్జున రావు తనిఖీ చేశారు. స్టేషన్లో రికార్డులు తనిఖీ చేసి పెండింగ్ కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కాకుమాను, పెదనందిపాడు మహిళా పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలో ప్రత్తిపాడు సి.ఐ,గన్నవరపు శ్రీనివాసరావు, కాకుమాను ఎస్సై పృధ్వి ఏక్ నాథ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెదనందిపాడు లో బైకు.. బైకు ఢీ..ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు



(కాకుమాను నవంబర్ 21 జనం రిపోర్టర్) : మండల కేంద్రం పెదనందిపాడు గ్రామంలో లావు వారి చెరువు కట్ట వద్ద గురువారం రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయినాయి.వరగాని గ్రామంలో ఆర్ యం పి క్లినిక్ కి తీసుకువెళ్లిన గ్రామస్తులు.గుద్దిన వ్యక్తి పరారీ అయినట్లు సమాచారం తెలిపిన గ్రామస్తులు .సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు .మెరుగైన వైద్యం కోసం గుంటూరు జి జి హెచ్ కి తరలింపు చేశారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి



(కాకుమాను నవంబర్ 21 జనం రిపోర్టర్): పెదనందిపాడు మండలం అబ్బినేని గుంట పాలెం గ్రామానికి చెందిన విజయ్ రాజు అధికంగా మద్యం సేవించడంతో మద్యం మత్తులో ప్రాణాలు విడిచినట్టు గ్రామస్తులు గురువారం తెలిపారు. సమాచారం తెలుసుకున్న పెదనందిపాడు ఎస్ ఐ మధు పవన్ సంఘటన స్థలానికి చేరుకుని మృతి దేహాన్ని పంచనామ నిమిత్తం గుంటూరు జి జి హెచ్ కు తరలించి సంఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సిన ఉంది

# 25న చేపల చెరువు బహిరంగ వేలం



గుడిబండ నవంబర్ 22 జనం రిపోర్టర్ : మండలంలోని రాళ్లపల్లి, మోరబాగల్ పంచాయతీలోగల చేపల చెరువులు వేలంపాట నవంబర్ 25 వ సోమవారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ,కార్యదర్శులు, పరిపూర్ణానందా చారి,రాజన్న,లు తెలిపారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్లు తిప్పేస్వామి,లక్ష్మినారాయణ,మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్ ల సమక్షంలో 2024-25 ఫసలి సంవత్సరానికి గాను బహిరంగ వేలం పాటను 25వ సోమవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఈ వేలం పాటలో పాల్గొనే వారు మోరబాగల్ చెరువుకు 20,వేల రూపాయలను అలాగే రాళ్లపల్లి పరిధిలోని మదిగుబ్బ చెరువుకు 10, వేలు రూపాయలు,డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అలాగే గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయలు ఉండకూడదని. గ్రామపంచాయతీ షరతులతో వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి పోలవరం ముంపు మండలాల్లో సమస్యలను వివరించిన తెలుగు యువత బిజెపి నాయకులు



ఎట్ట పాక /నవంబర్ 21(జనం రిపోర్టర్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు



నాదెండ్ల మనోహర్ , అమరావతి రాజధాని వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పోలవరం ముంపు మండలాల్లో ఉన్న సమస్యలను వారికి వివరించడం జరిగింది దీనికి మంత్రి వెంటనే స్పందించి వివిధ శాఖల అధికారులతో మాట్లాడి కొన్నిటిని పరిష్కరించి మిగిలిన సమస్యలు పరిష్కారానికి నేను సహాయం చేస్తాను అని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి నలజాల శ్రీకాంత్ బిజెపి సోషల్ మీడియా కొ ఆర్డినేటర్ నలజాల శ్యామ్ పాల్గొన్నారు

# పెద్దపల్లి ఎమ్మెల్యే మామ దశ-దిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): ఇటీవల పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు మామ అనారోగ్యంతో మరణించగా,గురువారం సిరిసిల్లలో ఒక్క ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన దశ-దిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై విజయ రమణ రావు మామ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

రేపల్లె నవంబర్ 21 జనం రిపోర్టర్ : జూద క్రీడలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆచరించారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కార్యచరణతో పోలీసు అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రేపల్లె డివిజన్ లో ఏ విధమైన లా అండ్ ఆర్డర్ సమస్యలు, ల్యాండ్ సమస్యలు తమ దృష్టికి రాలేదన్నారు. జిల్లా ఎస్పి తుషార్ డూడి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పోలీస్ పల్లెనిద్ర తో, పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. నేరాలు అరికట్టేందుకు పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ డ్యూటీలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డివిజన్ లో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలు వలన కలిగే ఆరోగ్య సమస్యలు చట్టపరమైన ఇబ్బందులపై అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల చివరన పౌరహక్కుల దినోత్సవం ఏర్పాటు చేస్తున్నామని ఇందులో భాగంగా ఎస్సీ ఎస్టీలు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వారి యొక్క హక్కులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు పై ప్రత్యేక చొరవతో గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలు పట్ల ప్రజలు బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ఆకస్మికంగా ఏడుగు రాళ్ళ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన చింతూరు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు

ఎటపాక నవంబర్ 21జనం రిపోర్టర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు ల్యాబ్ టెస్ట్ లో చేస్తున్న టెస్ట్ లు గురించి కూలంకషంగా ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు తెలుసుకొని పర్యవేక్షణ లో మలేరియా సోకిన పాపకి టెస్ట్ చేయించి పాప యొక్క టెస్ట్ రిజల్ట్ ను ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు స్వయంగా పిహెచ్ సి



ల్యాబ్ నందు ఉన్న మైక్రో టెలిస్కోప్ ద్వారా పరీక్షించి పాప రిజల్ట్ తెలుసుకోవడం జరిగినది. తదుపరి మెడికల్ ఆఫీసర్ వారితో ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్ మరియు రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శన లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాజు, అసిస్టెంట్ మలేరియా అధికారి, ప్రసన్న, మెడికల్ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఆమోదం,ఆత్మగౌరవ కార్నర్ సభలు...

రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో...మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రామగిరి మండల కేంద్రంలో డిసెంబర్ ఒకటవ తేదీన, జరిగే, భారత రాజ్యాంగ ఆమోద దినం ఆత్మగౌరవ సభల వేదికను పరిశీలించడం జరిగింది. అనంతరం, భారత రాజ్యాంగం ఆమోద దినమైన నవంబర్ 26 నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ పరమపదించిన డిసెంబర్ 6 వరకు జరిగే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం, ఆత్మగౌరవ సభలకు సింగరేణి ఆర్ జి 3 జనరల్ మేనేజర్ ఎన్,సుధాకర్ రావు ని, రామగిరి ఎస్సై బి,చంద్ర కుమార్ ని,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన, ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ పాల్గొన్నారు, అన్ని వర్గాల ప్రజలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి,చేయడం జరిగింది.

# గేట్ వనంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ మాజీ సర్పంచ్ రత్నం..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ నవంబర్ 21 (జనం రిపోర్టర్): నవాబుపేట మండల కేంద్రంలోని గేట్ వనం పల్లి గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ రత్నం ఆయన మాట్లాడుతూ. గ్రామ ప్రజలకు వైద్యం అందించడం పుణ్య కార్యమని రత్నం అన్నారు. జే ఆర్ హెచ్ మైనింగ్ నిర్వాకులు. రోహన్ జేమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యం విషయంలో పట్టింపు ఉండదని పనిభారంలో నిర్లక్ష్య ధోరణి అవలంబించడం జరుగుతుందన్నారు. దీంతో గోటితో పోయేది గో డ్డలు దాక తెచ్చుకుని దీంతో బాధపడుతుంటారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పూర్తిస్థాయిలో ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని అందించడం అభినందియమని ఆయన కొని ఆడారు జే ఆర్ హెచ్ ప్రాజెక్టు ఇన్చార్జి ప్రసాద్ మెడికూర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం బొంద ల గడ్డగా మార్చిన కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్ కు మాట్లాడే నైతిక హక్కు లేదు...

కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి...

రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి 300 కోట్లు నిధులు, నియోజకవర్గంలోని పరిశ్రమలు సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, మరియు సి ఎస్ ఆర్ నిధులను నియోజకవర్గానికె కేటాయించెల చెసిన ఘనత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దని, గత ప్రభుత్వంలో రూపాయి కూడా రామగుండం నియోజకవర్గానికి తీసుకురాలేని కొప్పుల ఈశ్వర్ మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు. టిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల పేరిట మోసం చేస్తే బాధితులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయినప్పుడు ఎక్కడికి వెళ్లావు కొప్పుల ఈశ్వర్.. మాజీ శాసనసభ్యులు కోరుకుంటీ చందర్ ఉద్యోగాల పేరిట ఆర్ ఎఫ్ సి ఎల్ లో లక్షల రూపాయలు వసూలు చేస్తే అప్పుడు ఎక్కడికి వెళ్లావు కొప్పుల ఈశ్వర్, నిరుపేద కుటుంబాలు గుర్తుకు రాలేదా అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించిన కార్పొరేటర్ మహంకాళి స్వామి. గోదావరిఖనిలో పుట్టి పెరిగి,మంత్రిగా చేసిన ఈశ్వర్ గత 20యెళ్ళలో ఏ ఒక్క రోజైనా రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం, కనీసం ఆలోచన చేసిన పాపాన పోలేదని విమర్శించిన మహంకాళి స్వామి. గత పదేళ్ల ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి రూపాయి పని చేసినవా అంటూ ప్రశ్నించారు. గోదావరిఖని, రామగుండం నియోజకవర్గం గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఉందా అంటూ ఎద్దేవా చేశారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక ధర్నా, రాస్తారోకో కానీ చేయనిచ్చారా హౌస్ అరెస్టులు చేపించి స్వేచ్ఛను హరించింది వాస్తవం కాదా.. అని గుర్తు చేశారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లో ఉద్యోగాల పేరిట వసూలు చేసినప్పుడు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడినప్పుడు, ఏడ



పోయినావు అప్పుడు కనపడలేదా.. అరాచక పాలన, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆర్ ఎఫ్ సి ఎల్ లో ఉద్యోగాల పేరిట మోసం చేస్తే బాధితులు ఆత్మహత్య చేసుకొని చనిపోయినప్పుడు బాధితుల తరఫున నిలబడకపోగా,ఏ ఒక్క రోజైనా వాళ్ళ తరఫున ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ, ఏనాడైనా మీడియా సమావేశం నిర్వహించినవా.. ఆత్మహత్యలకు పాల్పడి చనిపోయిన వారి కుటుంబాలను ఏనాడైనా పరమార్శించావా,. ఈరోజు రామగుండం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా 300 కోట్లు నిధులను తీసుకురావడమె కాకుండా పరిశ్రమల ద్వారా నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కొట్లాడి నిదులను కేటాయించేలా చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, అది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, సింగరేణి స్థలాలను కబ్జాలు చేయాలని చూసింది మీ టిఆర్ఎస్ నాయకులు అని, వారి పాలు కాకుండా ఉపాధి శిక్షణ కేంద్రంగా మార్చడమె కాకుండా ఓల్డ్ అశోక్ థియేటర్ స్థలంను కబ్జాకోర్లకు దక్కకుండా చేసింది కూడా రామగుండం ఎమ్మెల్యే అని,పట్టణ సుందరికరణలో భాగంగా పట్టణాన్ని సుందరికరించడం, నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే కి నియోజకవర్గ ప్రజలందరూ సహకరిస్తున్నారని, ఉనికి కాపాడుకునే మీకేం అర్థం అవుతుందఅని మీ బిఆర్ఎస్ లో అంతర్గత వర్గ పోరు, ఇద్దరు పోయి మూడోగడు వచ్చిందు ఎన్నారైని అనుకుంటూ, సోషల్ మీడియాలో నియోజకవర్గంలో అభివృద్ధి జరగట్లేదని, ప్రజలను తప్పుదోవ పట్టించాలని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై విష ప్రచారం చేస్తున్న ఎన్ఆర్ఐ బిడ్డ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఇంకోసారి అవస్తవాలను ప్రచారం చేయడం పునరావృతం అయితే ఊరుకోమంటు హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ఉరి వేసుకుని దంపతులు ఆత్మహత్య



నార్పల /నవంబర్ 21(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల వ్యాప్తంగా సంచలనంగా మారింది. భార్యాభర్తల తోపాటు 6 నెలల పసిబాలుడు కూడా వీరితో పాటు మిగతా జీవిగా మారడం మండల వాసులకు తీవ్ర ఆవేదనకు గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో నివాసం ఉంటున్న కృష్ణ కిషోర్ (40), శిరీష ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయారు. వీరి 6 నెలల బాలుడు ఊయలలో విగత జీవిగా మారాడు. మృతుల ఇంటి నుండి తీవ్ర దుర్వాసన వస్తుండటం వల్ల సమీప వాసులకు అనుమానం రావడంతో ఇంటి పైకి ఎక్కి చూడటం వల్ల దంపతులు మృతి చెందిన ఘటన బయట ప్రపంచానికి తెలిసింది. మృతుల దేహం నుండి నీసు, దుర్వాసన వస్తుండటం, మృతుల దేహాలు కుళ్ళిపోవడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తుండటం, మృతుల రూపురేఖలు కూడా పూర్తిగా మారిపోయాయి. 6 నెలల చిన్నారి బాలుడు మిగతాజీవిగా ముద్దగా మారి ఉండడం వల్ల ప్రజలు తీవ్ర కలత చెందారు. ఆర్థిక ఇబ్బందులే దంపతుల ఆత్మహత్యకు ఉసిగొల్పాయని తెలుస్తోంది. ప్రైవేటు ఫైనాన్స్లో తీసుకున్న అప్పుల ఒత్తిడి వల్ల మానసికంగా కృంగబాటుకు లోనై దంపతులు ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిసింది. వారం క్రితమే వీరు ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఘటన స్థలానికి సిఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్, ఆర్ ఐ జ్యోతిరాణి, వీఆర్వో శివరాం చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అనంత సరోజనాస్పత్రికి తరలించారు.

# చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన.... దళితరత్న డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య పిలుపు...

రామగుండం/నవంబర్ 21(జనం రిపోర్టర్):



హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జనకు ఇంటికీ ఒక్కరు తరలిరావాలని, పెద్దపెల్లి జిల్లా మాల మహానాడు ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, దళితరత్న డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య పిలుపునిచ్చారు. ప్రతి వాడనుండి, ప్రతి ఊరు నుండి, ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో హాజరై 10 లక్షల మందితో జరిగే సభను విజయవంతం చేయాలని, మాలల ఐక్యతను చాటాలని, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు...అనే మన నినాదంతో గర్జించాలని, దళిత రత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అన్నారు.ఈ కార్యక్రమానికి మాలలు సింహ గర్జన కార్యక్రమానికి హాజరై మన సత్తా చాటి విజయవంతం చేయాలని దేవి లక్ష్మి నరసయ్య పిలుపునిచ్చారు.

# మాజీ సీఎం జగన్ రెడ్డితో ఆలూరు సాంబశివారెడ్డి



నార్పల/నవంబర్ 21(జనం రిపోర్టర్): తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని గురువారం మాజీ ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. ప్రజా సమస్యల పైన, ప్రభుత్వ వైఫల్యాల పైన పోరాటమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని మాజీ సీఎం జగన్ రెడ్డి సూచించారు. ఆలూరు సాంబశివారెడ్డి తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వం ఒక లక్ష నమోదు కార్యక్రమం ఎంపీ పుట్ట మహేష్ కుమార్



ఏలూరు/నవంబర్ 21(జనం రిపోర్టర్): ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం లో తేదీ : 22/11/2024 న టీడీపీ పార్టీ శాశ్వత సభ్యత్వ (రూ: ఒక లక్ష) నమోదు కార్యక్రమం. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ (రూ: ఒక లక్ష) నమోదు కార్యక్రమం ఏలూరు శాంతి నగర్ 6 వ రోడ్డులోని ఏలూరు ఎంపీ కార్యాలయంలో రేపు అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభిస్తారు. కావున ఈ కార్యక్రమానికి మీరు అందరు కూడా తప్పకుండా హాజరు అవ్వాలని కోరుకుంటున్నాము.

# మండల తహశీల్దార్ అధికారులు, రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించడానికి చర్యలు...




రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): రామగుండం నగర పాలక సంస్థ ఆస్తి పన్ను మొండి బకాయలు వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో , రామగుండం మండల తహశీల్దార్ అధికారులు రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించడానికి చర్యలు తీసుకోవడంతో ఒక్కటొక్కటిగా వసూలవుతున్నాయి. ఇంటి నెంబర్ 22-8- 115కు సంబందించి రామగుండం నగర పాలక సంస్థకు బకాయపడిన ఆస్తి పన్ను రూ 24,81, 668 /- లు గురువారం వసూలయింది. మాతంగి కాలనీ లోని సదరు ఆస్తికి సంబందించిన పన్ను బకాయలను యాజమానుల తరపున హర్ష, వెంకటేశం, నూరుల్ హుస్సేన్ లు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కి స్వయంగా చెక్కు రూపంలో అందించారు. రామగుండం నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ( రెవెన్యూ ) ఆంజనేయులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు , కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీపీ నామ సుబ్బారావు మృతి.

పొన్నూరు /నవంబర్ 21(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నామ సుబ్బారావు గురువారం మృతి చెందారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గురువారం అకాల మృతి చెందారు .ఆయన మృతికి పలువురు మండల ,పట్టణ తెదేపా శ్రేణులు, ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

# రామగుండం ఒకటవ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో మంచినీటి గోస.....

### వెంటనే మంచినీరు అందించాలని కాలనీ ప్రజలు ఎమ్మెల్యే కి వినతి....

రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): రామగుండం పట్టణం ఒకటవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో గత పది రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీరు రావడం లేదు 21 డివిజన్ రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా, మొరపెట్టుకున్న మా బాధలు పట్టించుకోవడంలేదని, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు మంచినీరు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ దయచేసి తాగునీరు సమస్య త్వరగా పరిష్కారం చేయాలని హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి/నవంబర్ 21(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామస్తురాలైన ఖంభంపాటి సత్యవతి గారు గత కొంతకాలంగా కెన్సర్ వ్యాధి బారినపడి బాధపడుతున్నారు.. కావున నేడు వారికి ఆపరేషన్ చేయించుకోవడానికి సీఎం సహాయ నిధి(%ూాజ%) ద్వారా నాలుగు లక్షల యాభై వేల రూపాయల చెక్కును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు....




రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): మంథని ఎస్ఐ రమేష్ నమ్మ దగిన సమాచారం మేరకు ఇద్దరు మగ వ్యక్తులు నిషేధిత గంజా అక్రమంగా కల్గి ఉన్నారని,సమాచారం రాగా సిబ్బంది కె .సంతోష్ కుమార్, డి .రమేష్, సి ఎచ్.వెంకటేశ్వర్లు, డి .అనిల్ కుమార్ లతో కలిసి మధ్యాహ్నం సమయం లో వెళ్లగా కుచిరాజ్ పల్లి గ్రామ శివారు లో గల బాలాజీ రియల్ ఎస్టేట్ ప్లాట్ నందు, గెస్ట్ హౌస్ వద్ద అనుమానా స్పదంగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదముగా చేతిలో నీలం రంగు కవర్తో తో కనిపించగా, అట్టి వ్యక్తులు పోలీస్ వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకొని కవర్లో ఎమి ఉందని అడుగగా, అందులో ఎండిపోయిన మొగ్గలు, పువ్వులు గల గంజాయి ఉన్నది అని తెలిపినారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకోని పంచుల సమక్షంలో విచారించగా, తన పేరు నక్క ప్రేమస్ వయస్సు.24 , వృత్తి కూలి, గ్రామం కుచిరాజ్ పల్లి, మంథని అని తెలిపి, అతని వద్ద నీలం రంగు పాలిథిన్ కవర్ లో గల మరొక ముదురు నీలం రంగు కవర్లో గంజాయి ఉన్నదని, తనకు గత 5 సంవత్సరాల నుండి గంజాయి తాగే అలవాటు ఉందని, నాతో పాటు నా స్నేహితుడు అయిన లక్కెపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అర్బత్ కి కూడా గంజాయి త్రాగు అలవాటు ఉందని, మేము ఇద్దరం పలుమార్లు కలసి గంజాయి కొనుక్కొని వచ్చి కొంత మేము తాగి, మిగిలినది చిన్న చిన్న పాకెట్స్ చేసి, ఒక్కోక్క ప్యాకెట్ ధర.500/- కు అమ్మి డబ్బులు పంచుకునే వాళ్ళము అని, అందద ఇరువైరోజుల క్రిందట మేము ఇరువురము సమీర్ గ్రామం యటపల్లి సిరువంచ మండలం, మహారాష్ట్ర అను అతని వద్ద రెండు కిలోల గంజాయి ని కొనుక్కొని వచ్చి మా స్నేహితులైన రత్నబన్నీ, కళ్యాణ్, శివ, రమేష్ లకు కొంత గంజాయిని అమ్మి, మిగిలిన గంజాయి మా వద్ద ఉంచుకొని అందులో కొంత మేము తాగుదామని, మల్ల ఎవరికైనా అమ్ముదామని వచ్చామని తెలిపారు. వెంటనే వారిని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిచడం జరిగింది అని సీఐ రాజు ఒక ప్రకటన లో తెలిపారు.

# సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి....

### కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో త్వరగా అప్ లోడ్ చేయాలి....

### వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...




రామగుండం /నవంబర్ 21(జనం రిపోర్టర్): రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలో ఉన్న వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రైస్ మిల్లు కు అలాట్ ధాన్యం కోనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, వాటి వివరాలను , రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలోని 33వ డివిజన్లోని 5వ. ఇంక్లైన్ సమీపంలోని శిదిలావస్థకు చేరుకున్న కల్వర్టు నిర్మాణానికి స్పందించిన నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్.....



రామగుండం /నవంబర్ 20, జనం రిపోర్టర్: గోదావరిఖని ప్రాంతంలోని రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 33వ. డివిజన్లో 5వ.ఇంక్లైన్ సమీపంలో ఒక కల్వర్టు శిథిలావస్థకు చేరి చాల ప్రమదకరంగా మారిందని, జిల్లా అదనపు కలెక్టర్, (లోకల్ బాడీస్), రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి విన్నవించిన వెంటనే వారు స్పందించి, రామగుండం నగరపాలక సంస్థ సూపరెంటెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ఈ ) శివానంద్ కి ఆదేశాలు జారీ చేస్తే 33వ. డివిజన్లోని ప్రమాదకరంగా మారిన కల్వర్టును పర్యవేక్షించి,ప్రమాదకరంగాకు ఉందని గుర్తించి, ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ను పిలిపించి పనులు ప్రారంభించాలని చెప్పడం జరిగిందని, స్థానిక డివిజన్ డి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. గురువారం రోజున స్థానిక 33వ.డివిజన్లోని 5వ. ఇంక్లైన్ సమీపంలో మజీద్ కాంప్లెక్స్ ప్రక్కన కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోయిన కల్వర్టు ను నగరపాలక సంస్థ అధికారులను తీసుకొచ్చి వారికి క్షుణ్ణంగా చూపించి, త్వరితగతంగా నిర్మాణ పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలని కోరడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 33వ. డివిజన్లో కొన్ని గల్లిలలో రోడ్లు లేక ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని మరిన్ని సమస్యలను త్వరితగతంగ పరిష్కరించాలని, మద్దెల దినేష్ నగరపాలక సంస్థ అధికారులను కోరడం జరిగిందన్నారు.

## కూలీ రేట్లు పెంచాలని అడిగితే హమాలీ వర్కర్స్ ను దొంగలు గా చిత్రికరిస్తున్న హెూల్ సేల్ వ్యాపారులు...

ఆరోపణలు మాని కూలీ రేట్లు పెంచాలి....

హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.గౌస్...



రామగుండం /నవంబర్ 20, జనం రిపోర్టర్: గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని అడిగితే హమాలీ వర్కర్స్ ను దొంగలు గా చిత్రికరిస్తున్న హెూల్ సేల్ వ్యాపారుల వైఖరిని ఖండిస్తూ, ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన నిరసన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ లకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని నెలలుగా హెూల్ సేల్ వ్యాపారుల ను అడగడం జరిగిందని, కానీ కూలీ రేట్లు పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తూ, హమాలీ లను దొంగలు గా ముద్ర వేస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కూలీ రేట్లు పెంచాలని శాంతి యుతంగా చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను హెూల్ సేల్ వ్యాపారులు అవహేళన చేస్తూ, సమస్య పరిష్కరించకుండా పబ్బం గడుపుతూ హమాలీల పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా హెూల్ సేల్ వ్యాపారులు తమ నిర్లక్ష్యాన్ని వీడి హమాలీ కార్మికుల కు కూలీ రేట్లు పెంచాలని, లేకుంటే మరన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీష్, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## అమరేశ్వరుని సన్నిధిలో తెలుగు మహిళ ప్రత్యేక పూజలు.







పొన్నూరు నవంబర్ 21. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు తెలుగుదేశం పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పించాలని నియోజకవర్గం తెలుగు మహిళలు అమరావతిలోని అమరేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో 6సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ధూళిపాళ్లకు అధిష్టానం ఇటీవల ప్రకటించిన మంత్రి పదవి కానీ నామినేటెడ్ పదవి కానీ ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నారు ఇకనైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరాలోచించి నిత్యం ప్రజల్లో ఉండే ప్రజల కోసం పనిచేసే నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కు సముచిత స్థానం కల్పించాలని అమరేశ్వరుడిని కోరామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళలు జువ్విగుంట లతా శ్రీ, డొక్కు రమాదేవి, పోలవరపు రత్నకుమారి, చల్లాపల్లి ఏసుదయమ్మ, గోవతోటి కామేశ్వరి, కొణిదల అవమ్మ, షేక్ హుస్సేన్ బి, మాదాల మంగమ్మ పాల్గొన్నారు.

### సత్య దీక్ష ప్రచారకర్త కృష్ణబాబు ఆధ్వర్యంలో

## పలు గ్రామాల్లో గ్రామోత్సవం




ఏలేశ్వరం,నవంబర్ 21, జనం రిపోర్టర్: ఏలేశ్వరం:ప్రత్తిపాడుమండలం ధర్మవరం,ఏలూరు,ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి,కిర్లంపూడి మండలం జగపతినగరం,సింహాద్రిపురం గ్రామాల్లో సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు,బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు ఆధ్వర్యంలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్య స్వాములు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యదేవుని సంకీర్తనలతో గ్రామోత్సవంలో భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు.అలాగే సత్యదీక్ష విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసిన ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబుని సత్యస్వాములు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నల్లమల్లి కృష్ణబాబు మాట్లాడుతూ నవంబర్ 22వ తేదీన అన్నవరం రత్నగిరి కొండపై స్వామి వారి మాలాధారణ చేసిన భక్తులకి ఉచితంగా సత్యనారాయణ మూర్తి వ్రత పూజ,అనంతరం పడిపూజ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.నవంబర్ 23వ తేదీ మాల వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బుద్ధ గంగాపార్వతి,దాడిశెట్టి శేషగిరి, కంద నారాయణరావు,నానపల్లి కృష్ణ,మద్దాల దేవి తదితరులు పాల్గొన్నారు

### దారూర్ మండల కేంద్రంల అభివృద్ధి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :ధరూర్ నవంబర్21(జనం రిపోటర్ ): ధారూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రైస్ మిల్లు, మరియు 1500 మెట్రిక్ టన్నుల గోదాములను ప్రారంభించిన స్పీకర్ 56 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ. వ్యవసాయ మార్కెట్ కమిటీ, ధారూర్ ఆద్వర్యంలో మార్కెట్ యార్డులో మరియు నాగసమందర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు. ఈసందర్భంగా జరిగిన రైతుల సభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరం కలిసి ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలి. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను. వికారాబాద్ జిల్లాలో నూతన పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పించడానికి కృషి చేస్తాను. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయి. టూరిజం ప్రమోషన్ ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మెజారిటీ అమలవుతున్నాయి. నేను స్పీకర్ హెూదాలో ఉన్నప్పటికి ప్రజలకు వాస్తవాలు తెలియచేయాలి. గత ప్రభుత్వ తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రం అప్పుల పాలయింది. నెలకు ఏడు వేల కోట్ల రూపాయలు వడ్డీ, వాయిదాలకే పోతుంది. లేకపోతే అన్ని హామీలను అమలు చేసేవారు. అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ అందుతుంది, రైతులు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. త్వరలోనే మహిళలకు నెలకు 2500 రూపాయల సహాయం కూడా అందుతుంది. ప్రజలకు మంచి పనులు చేయడానికి అవసరమైన బలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అందించాలని మనం రోజు భగవంతుని ప్రార్థించాలి, వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని అందరం కోరుకోవాలి. ఈ ఏడాది మంచిగా వర్షాలు కురిసాయి, బోర్లు, బావులలో నీళ్ళు బాగున్నాయి, వరి సాగు బాగా పెరిగింది, దిగుబడి కూడా మంచిగా వచ్చింది. అకాల వర్షాలు, తుఫానులు లేకపోవడంతో పంట కోతలు సాఫీగా జరుగుతున్నాయి. ఈ ఏడాది సన్నాలకు మంచి డిమాండ్ ఉన్నది. ప్రవేటు మిల్లర్లు పోటీ పడి కొంటున్నారు. రైతులకు నా విజ్ఞప్తి, మీకు మంచి రేటు ఎక్కడ ఉంటే అక్కడ అమ్ముకోండి, తక్కువ ధరకు అమ్ముకోవద్దు. ఏ.గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు, బి.గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్ధతు ధర వస్తుంది. తేమ 8 శాతం లోపల ఉండాలి, రైతులకు నా విజ్ఞప్తి, మంచిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురండి, తాలు, మట్టి లేకుండా శుభ్రంగా తీసుకురండి, ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేస్తారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి వారం పది రోజుల్లో రైతుల బ్యాంకు అకౌంట్లలోకి డబ్బులు వేస్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే రైతులందరికీ బోనస్ వస్తుంది. కొంతమంది అనవసరంగా రాద్ధాంతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది సరికాదు, బోనస్ ఇచ్చి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది. దిగుబడి బాగుంది, రేట్ మంచిగా ఉన్నది, రైతులు సంతోషంగా ఉన్నారు, మాకు అది చాలు. కరంటు మంచిగా వస్తున్నది, విత్తనాలు, ఎరువులకు కొరత లేదు. రైతులు బాగుపడినా కొంతమందికి బాధ ఉంటుంది, ఏడిచేటోళ్ళు ఏడుస్తానే ఉంటారు, వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రైతులు బాగుండాలన్నదే మా లక్ష్యం, ఇది రైతుల మేలు కోరే ప్రభుత్వం, రైతులకు అండగా ఉంటున్న ప్రభుత్వం. మాప్రజాప్రతినిధులకు, అధికారులకు నా సూచన మీరు స్థానికంగా అందుబాటులో ఉంటూ కొనుగోళ్ళు సాఫీగా జరిగేటట్లు చూడండి, ఏది ఏమైనా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదీ.





## సీఎం చంద్రబాబు కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎం.ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర /నవంబర్ 20, జనం రిపోర్టర్: మడకశిర మండల పరిధిలోని ఆర్.అనంతపురం గ్రామ సమీపంలో మందుగుండు, పిరంగుల పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం శుభవార్త తెలపడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత కరువైన ప్రాంతం మడకశిర నియోజకవర్గం కరువు కాటకాలకు నిలయమైన, మారుమూల ప్రాంతం, కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిరలో మందు గుండు,పిరంగుల పరిశ్రమ ఏర్పాటుకు మొదటి దశగా రూ 1500 కోట్లు పెట్టుబడికి ప్రభుత్వం తెలిపిందన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల్లో ప్రజలకు ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో లో భాగంగా ఇచ్చిన హామీలో విడతలవారీగా ఒక్కొక్కటే టిడిపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం ఎంతోఅభినందనీయమన్నారు.ఈ శుభ సందర్భంలో సిఎం చంద్రబాబునాయుడుకు నియోజకవర్గం ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సీఎం చంద్రబాబు మడకశిర నియోజకవర్గ ప్రజలుఎంతగానో రుణపడి ఉంటామన్నారు.

### ఎల్లనూరు ఏఈ ని వెంటనే సస్పెండ్

## చేయాలని కోరుతూ అసిస్టెంట్ ఇంజనీర్



నార్పల/నవంబర్ 20, జనం రిపోర్టర్: తాడిపత్రి ఏపీఎస్పీడీసీఎల్ ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నిర్లక్ష్యం వహించిన ఏ ఈ పై చర్య తీసుకోవాలని చనిపోయిన కౌలు రైతు రామాంజనేయ కుటుంబానికి 60 లక్షలు పరిహారం ఇవ్వాలని కోరుతూ ... 2024 నవంబర్ 20న అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలంలో దంతాలపల్లి గ్రామం వద్ద 11 కేవీ విద్యుత్ తీగల కిందపడి అనంతపురం జిల్లా పుట్లూరు మండలం మడుగు పల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు 39 ఆయన కుమారుడు రవి 13 వీరు విద్యుత్ తీగలుతాయి మృతి చెందారు వీరు వృత్తిరీత్యా కౌలు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి రైతులు మృతి చెందడం వారి కుటుంబం తీవ్రం నష్టం .ఈ ప్రమాదం అక్కడ విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వలన జరిగింది కూడా పట్టించుకోకుండా వ్యవహరించడం వల్ల ఈ ప్రమాదం సంబంధించింది .ఆ ప్రాంతంలో అసిస్టెంట్ ఇంజనీర్ బాధ్యతలు విస్మరించి నిర్లక్ష్య ధోరణి ఉండడం వల్లే ఇలాంటి ప్రమాదం జరిగినాయి కావున అసిస్టెంట్ ఇంజనీర్ ను తక్షణమే సస్పెండ్ చేసి మృతి చెందిన రామాంజనేయులు కుటుంబానికి న్యాయం చేసే వారి కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వారి 60 లక్షలు ప్రభుత్వ పరిహారం ఇవ్వాలి.

## అల్లరి మూకలకు ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వార్నింగ్..



**న్యూఢిల్లీ,:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల పోలింగ్ ఈరోజు నేటి (బుధవారం) ఉదయం నుంచి కొనసాగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటిన సమాజ్ వాదీ పార్టీ ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని గంపెడాశలు పెట్టుకుంది. తాజాగా పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఒక్క ఓటు కూడా వృథా కానప్పుడే సంపూర్ణ ఫలితాలు వస్తాయన్నారు. యూపీలోని ఓటర్లు తమ ఓటు హక్కును 100 శాతం వినియోగించుకునేందుకు తమ ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈసీ నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తుందని అనుకుంటున్నాం.. ఎన్నికల్లో ఎవరూ అల్లర్లకు పాల్పడకూడదని పేర్కొన్నారు. తమ కార్యకర్తలు అన్ని బూత్‌లను పరిశీలిస్తున్నారు.. అన్ని చోట్లా వీడియోగ్రఫీ కొనసాగుతుందన్నారు. ఇలాంటి వారికి ప్రజా చైతన్యమే హెచ్చరిక అని అఖిలేష్ యాదవ్ తెలిపారు. ఇక, యూపీలోని మిరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్ , కర్హల్, సిసామావు, ఫుల్‌పూర్, కతేహరి, మజ్వాన్ స్థానాలకు ఉప ఎన్నిక కొనసాగుతుంది. ఓటింగ్ ప్రక్రియ ఈరోజు సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుందని ఎలక్షన్ కమిషన్ పేర్కొనింది. బైపోల్ కోసం మొత్తం 1917 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీగా పారామిలటరీ బలగాలను మోహరించింది. ఉప ఎన్నికల్లో 18.46 లక్షల మంది పురుషులు, 15.88 లక్షల మందికి పైగా మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బైపోల్ ఫలితాలు నవంబర్ 23వ తేదీన వెలువడనున్నాయి.

## సీఎం రేవంత్ పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్..



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. "కేసీఆర్ మర్రిచెట్టు.. నువ్వు గంజాయి మొక్క. నన్ను రాక్షసుడు అంటున్నావ్.. ప్రజల కోసం నేను రాక్షసుడినే. నిన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏదో చేస్తాడని ఆశ ఉండే. అబద్ధాలు, ప్రమాణాలు చేసి రేవంత్ అధికారంలోకి వచ్చాడు. రేవంత్ రెడ్డి చీటర్, అబద్ధాల కోరు. తెలంగాణ ద్రోహి. తెలంగాణా కోసం నువ్వేం చేశావ్.. తెలంగాణా కోసం టీడీపీలో ఉన్న అందరం రాజీనామా చేస్తే నువ్వు తప్పించుకు పోయావ్. కాళోజీ నారాయణరావు నీకు పరిచాయమా? ఎప్పుడైనా కలిశావా? రేవంత్ రెడ్డి పిచ్చిమాటలు బంద్ చేయాలి. 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. ఏడాదిలో నువ్వేం చేశావ్.. నువ్వు చేసేవన్ని కేసీఆర్ పథకాలే. ప్రజలు కాదు కోటీశ్వరులు అయ్యేది నీ బంధువులే. కేసీఆర్ అనే చెట్టు మళ్ళీ మొలవనియ్య అంటున్నావ్.. నిన్న మీ మీటింగ్ కు మంత్రులు వచ్చారా? మంత్రి ఉత్తమ్, తుమ్మలనీ మీటింగ్ కు ఎందుకు రాలేదు. సోనియా గాంధీని బలి దేవతా అని.. ఇప్పుడేమో అమ్మ అంటున్నావ్. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నీకు అపాయింట్ మెంట్ ఇస్తున్నారా? నీ పరిస్థితి నీకు అర్థం అవుతుందా? " అని ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రశ్నించారు. నిన్న జరిగింది వంచన సభ.. రేవంత్ మహిళలకు క్షమాపణ చెప్పాలని మాజీ స్పీకర్ మధుసూదనా చారి డిమాండ్ చేశారు. వరంగల్ లో చాలా మంది ముఖ్య మంత్రుల సభలు పెట్టారని.. కానీ రేవంత్ లాగా మాట్లాడలేదన్నారు. కల్లుతాగిన కోతిలాగా రేవంత్ మాట్లాడారని.. తుమ్మితే ఊడే ముక్కునీ పదవి అని విమర్శించారు. రేవంత్ నీ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది.. మీ మంత్రుల సహకారమే నీకు లేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని మొలకెత్తనీయకుండా చేసే మొనగానివా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నాకు ముందస్తు బెయిల్ ఇవ్వండి.. హైకోర్టుకు ఆర్జీవీ




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టును మరోసారి ఆశ్రయించారు వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ.. ఇప్పటికే క్వాష్ పిటిషన్ విషయంలో ఆర్జీవీకి హైకోర్టులో చుక్కెదురైన విషయం విదితమే కాగా.. అయితే, ఇప్పుడు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. ఒంగోలు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. వర్మ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసి పుచ్చటంతో.. ఇప్పుడు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. మరోవైపు, పోలీసుల నోటీసుల ప్రకారం.. ఈ నెల 19వ తేదీన మంగళవారం రోజు వర్మ పోలీసు విచారణకు హాజరుకావాల్సి ఉన్నా.. ఆ రోజు ఉదయమే ఈ రోజు విచారణకు రాలేను.. మరికొంత సమయం కావాలంటూ సంబంధిత పోలీసులకు వాట్సాప్ మెసేజ్ పెట్టారు.. ఇక, ఆ తర్వాత.. ఆర్జీవీ తరపున పోలీస్ స్టేషన్‌కు వచ్చిన న్యాయవాదులు.. సినిమా షూటింగ్ కారణంగా ఆర్జీవీ ఈ రోజు విచారణకు హాజరుకాలేకపోయారని.. కొంత సమయం ఇవ్వాలని కోరిన విషయం విదిమే.. మొత్తంగా పోలీస్ విచారణకు హాజరుకాని వర్మ.. ఇప్పుడు ముందుస్తు బెయిల్ పిటిషన్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఇక, వివాదాస్పద దర్శకుడిగా ముద్రపడ ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రేపు హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది..

# ఏజెన్సీలో వణికిస్తున్న చలి..



**న్యూఢిల్లీ,:** తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి.. చలితో ప్రజలు వణికిపోతున్నారు.. ఇక, అల్లూరి జిల్లా ఏజెన్సీలో చలి వణుకు పుట్టిస్తుంది. రాత్రి ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోయాయి. ఏజెన్సీ వ్యాప్తంగా దట్టమైన పొగమంచు కురుస్తుంది. మినుములూరులో 9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా.. పాడేరులో 11 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దట్టమైన పొగమంచు, శీతల గాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. దీంతో పర్యటాక ప్రాంతాలు టూరిస్టులతో కోలాహలంగా మారాయి.. మరోవైపు.. తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు పడిపోయాయి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరుగుతోంది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సింగిల్ డిజిట్‌లో టెంపరేచర్లు నమోదవుతున్నాయి. కొమురం భీం జిల్లా సిర్పూర్‌లో 9.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా.. ఆదిలాబాద్ జిల్లా పొచ్చెరలో 11.2 డిగ్రీలు, నిర్మల్ జిల్లా తాంద్రలో 11.7 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా ర్యాలీలో 12.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.. ఇక, హైదరాబాద్‌లోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు కిందికి దిగుతున్నాయి.. దీంతో.. ఉదయం పూట బయట రోడ్డెక్కితే వణికిపోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.. మొన్నటి కంటే నిన్న తక్కువ.. నిన్నటి కంటే నేడు తక్కువ అన్నట్టుగా రోజురోజుకి క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి ఉష్ణోగ్రతలు..

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# రగులుతున్న అగ్నిపర్వతం!

## (విశ్లేషణ)

ఏణ్ణర్థం దాటినా... మణిపూర్ మండుతూనే ఉంది. జాతుల మధ్య ఘర్షణ తగ్గకపోగా, అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా పదిరోజుల క్రితం ఓ కుకీ మహిళ అత్యాచారం – హత్య, దానికి ప్రతిగా మెయితీలపై కుకీ తీవ్రవాదుల దాడులు, చివరకు ఓ సహాయ శిబిరం నుంచి నవంబర్‌లో అపహరణకు గురైన ఓ పసిబిడ్డతో సహా ఆరుగురు అమాయక మెయితీలు ప్రాణాలు కోల్పోవడం...ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. సీఎం సహా రాష్ట్రంలో ప్రజా ప్రతినిధుల ఇళ్ళపై దాడులతో చివరకు రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో కర్ఫ్యూ, ఇంటర్నెట్ స్తంభన, వివాదాస్పదమైన సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం విధింపు, కేంద్రం నుంచి అదనపు బలగాలను పంపడం దాకా వెళ్ళింది. ప్రభుత్వ మనుగుడకు ముప్పేమీ లేకున్నా, బీజేపీ సర్కారుకు తమ మద్దతును ఉపసంహరించుకున్నట్టు నేషనల్ పీపుల్స్ పార్టీ ప్రకటించడం మిత్రుల్లోనూ బీజేపీ పట్ల పెరుగుతున్న అసంతృప్తికి నిదర్శనం. గత 2023 మేలో హింసాకాండ మొదలైనప్పటి నుంచి జాతుల ఘర్షణల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ఎంతసేపటికీ బాహ్య శక్తులు కారణమంటూ ఆరోపించడం, శుష్కవాగ్దానాలు చేయడమే తప్ప, రాష్ట్రం రావణకాష్ఠమైనా పరిస్థితిని అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. మణిపూర్ సామాజిక – ఆర్థిక జీవితంలో జాతుల ఉనికి అత్యంత కీలకమైనది. దాన్నిబట్టే ఆ ఈశాన్య రాష్ట్రంలో భూములపై హక్కులు, తదనుగుణంగా రాజకీయ సైద్ధాంతిక విభేదాలు రూపు దిద్దుకుంటూ వచ్చాయి. దాదాపు డజనుకు పైగా గిరిజన తెగలను కలిపి, బ్రిటీషు పాలనా కాలంలో కుకీలు అని పేరుపెట్టారు. విభిన్న జాతుల్లో ప్రధానమైనవైన మెయితీ వర్గానికీ, కుకీలకూ మధ్య పాలకులు తమ స్వార్థప్రయోజనాల కోసం అగ్నికి ఆజ్యం పోశారు. అదే అసలు సమస్య. జనరల్ వర్గానికి చెందిన మెయితీలు తమకు కూడా షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) హోదా కల్పించాలని కోరు తున్నారు. అయితే, దానివల్ల తమ ప్రయోజనాలు దెబ్బ తింటాయని కుకీల ఆందోళన. మరోపక్క మిజోరమ్‌తోనూ, పొరుగున మయన్మార్‌లోని చిన్ రాష్ట్రంతోనూ జాతి సంబంధాలున్న కుకీల వాంఛ వేరు. మణిపూర్ నుంచి తమ ప్రాంతాన్ని విభజించి, ప్రత్యేక పాలనా వ్యవస్థ ఏర్పాటు చేయాలని వారు బలంగా వాదిస్తున్నారు. ఇది చాలదన్నట్టు మెయితీ వర్గానికి చెందిన మణిపూర్ ప్రస్తుత ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ, కుకీలను అణచివేస్తున్నారనే అభిప్రాయం రోజురోజుకూ బలపడుతూ వచ్చింది. ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణమయ్యాయి.కారణాలు ఏమైనా, రాష్ట్రంలోని బీజేపీ పాలిత ప్రభుత్వ సారథి అన్ని వర్గాలనూ ఒక తాటి మీదకు తీసుకురావడంలో విఫలమవడంతో బాధ్యత అంతా కేంద్రం భుజాల మీద పడింది. కేంద్ర హోమ్‌శాఖ మొన్న అక్టోబర్‌లో మెయితీ, కుకీల వర్గాల రాజకీయ ప్రతినిధులతో సమావేశం జరిపింది కానీ, శాంతిసాధన దిశగా అడుగులు పడలేదు. ప్రత్యేక శాసనవ్యవస్థతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతం తమకు కావాల్సిందేనని కుకీలు భీష్మించుకు కూర్చున్నారు. మణిపూర్ విభజనతో మాత్రమే సాధ్యం. అయితే, కేంద్ర జోక్యంతో సమస్యను పరిష్కరించవచ్చని ఇప్పటికీ కుకీలు భావిస్తున్నారు. ఇంత సంక్షోభంలోనూ అది ఓ సానుకూల అంశం. ఢిల్లీ పెద్దలు దాన్ని వినియోగించుకోవాలి. కానీ, అలా జరుగుతున్నట్టు లేదు. విధానపరంగా, రాజకీయంగా సీఎం విఫలమయ్యారని తెలుస్తున్నా, గద్దె మీది బీరేన్‌సింగ్‌ను మార్చడానికి బీజేపీ, కేంద్రంలోని ఆ పార్టీ పెద్దలు ఎందుకు ముందుకు రావడం లేదో తెలియదు. బీరేన్‌పై అంత ప్రేమ ఎందుకన్నది బేతాళప్రశ్న. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి అంటే ఇదేనా? మణిపూర్‌ను దేశంలో అంతర్భాగమని వారు అనుకోవట్లేదా? ఈశాన్యంలో పార్టీ విస్తరణపై ఉన్న శ్రద్ధలో కాసింతైనా శాంతిస్థాపనపై కాషాయ పెద్దలకు ఎందుకు లేదు? అంతకంతకూ క్షీణిస్తున్న పరిస్థితులు ప్రభుత్వంతో పాటు రాజకీయ పక్షాలు సైతం బాధ్యతను వదిలేశాయనడానికి సూచన. ఈ సంక్షుభిత ఈశాన్య రాష్ట్రానికి ఇప్పుడు కాస్తంత సాంత్వన కావాలి. బాధిత వర్గాలన్నిటినీ ఓదార్చి, ఉపశమనం కలిగించే పెద్ద మనసు కావాలి. పౌరసమాజాన్ని కూడా భాగస్వామ్యపక్షం చేసి, సమస్యకు రాజకీయ పరిష్కారం చూడడమే మార్గం. అందుకు కేంద్ర సర్కారు ఇప్పటికైనా చిత్తశుద్ధితో చొరవ తీసుకోవాలి. పాలకులు మణిపూర్‌ను వట్టి శాంతిభద్రతల కోణం నుంచే చూస్తే కష్టం. దాని వల్ల సామాన్య ప్రజానీకానికీ, ఈశాన్య ప్రాంతంలోని సాయుధ బలగాలకూ కష్టాలు పెరుగుతాయి. రాష్ట్రంలో చేజారిన పరిస్థితుల్ని ఇప్పటికైనా చక్కదిద్దేందుకు కేంద్రం ప్రయత్నించకపోతే, అది దేశ సమగ్రతకే ప్రమాదం. పొరుగున మయన్మార్, బంగ్లాదేశ్‌లలో సంక్షుభిత వాతావరణం నెలకొని ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అప్రమత్తత అత్యవసరం. అనేక సాయుధ తీవ్రవాద గ్రూపులతో, ఇట్టే చొరబాట్లకు చాలా అవకాశం ఉన్న సరిహద్దుల్లో మణిపూర్ ఉందని విస్మరించరాదు. కేవలం సాయుధ బలగాల మోహరింపుతో అక్కడ శాంతి సాధ్యంకాదు. హింసలో తాత్కాలిక విరామాన్ని చూపి, అదే శాంతి అని నమ్మబలకడం మూర?త్వం. అన్ని వర్గాల మధ్య సామరస్యం, సహజీవనం సాగేలా రాజకీయ ఏర్పాటు చేయగలిగితేనే హింసకు తెర పడుతుంది. కేంద్రం ఇప్పటికైనా చిత్తశుద్ధితో అందుకు సర్వశక్తులూ ఒడ్డాలి. లేదంటే, అగ్ని పర్వతం సమీపంలోనే ఉన్నా అలసత్వంతో వ్యవహరిస్తున్నట్టే! దాదాపు 33 లక్షల సోదర భారతీయ జనాభాను స్వార్థ ఆర్థిక, అధికార ప్రయోజనాల కోసం గాలికి వదిలేస్తున్నట్టే! గుజరాత్, ముజఫర్ నగర్, ఢిల్లీ లాంటి అనేక చోట కొద్ది రోజుల్లో హింసకు ముకుతాడు వేయగలిగినచోట ఇన్ని నెలలుగా ఒక రాష్ట్రాన్ని మంటల్లో వదిలేయడం ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశ పాలకులకు సిగ్గుచేటు!

# యూపీ ఉప ఎన్నికలు.. ఈసీ వార్నింగ్, ఏడుగురి పోలీసుల సస్పెండ్







మహారాష్ట్ర, ఝార?ండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. వీటితోపాటు దేశ వ్యాప్తంగా పలు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా నేడు జరుగుతున్నాయి. అయితే ఉత్తరప్రదేశ్‌లోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికల పోలింగ్‌లో పోలీసులు బురఖా ధరించిన ఓటర్లను తనిఖీ చేయడంపై వివాదం చెలరేగింది. దీనిపై తాజాగా ఎన్నికల సంఘం స్పందించింది. నిష్పక్షపాతంగా ఉప ఎన్నికలు జరిగేలా చూడాలని భారత ఎన్నికల సంఘం బుధవారం అధికారులను కోరింది. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేయడానికి మార్గదర్శకాలను ఉల్లంఘించిన పోలీసు సిబ్బందిని కూడా ఈసీ సస్పెండ్ చేసింది.అర్హత ఉన్న ఓటరు ఓటు వేయకుండా అడ్డుకోరాదని తెలిపింది. ఓటింగ్ సమయంలో ఎలాంటి పక్షపాత వైఖరిని సహించబోమని స్పష్టం చేసింది. ఫిర్యాదు అందిన వెంటనే విచారణ జరుపుతామని, ఎవరైనా దోషులుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో తెలిపింది. కాగా ఉత్తరప్రదేశ్‌లోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక కొనసాగుతుండగా.. బురఖా ధరించిన ఓటర్ల గుర్తింపును సరిగ్గా తనిఖీ చేయాలని బీజేపీ ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు బీజేపీ నేత అఖిలేష్ కుమార్ అవస్తీ లేఖ రాసింది. ముసుగులు ధరించిన మహిళలు చాలాసార్లు ఓటు వేయడానికి ప్రయత్నించిన కేసులు గతంలో ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. అంతేకగాక కొంతమంది పురుషులు కూడా బురఖా ధరించి ఓటు వేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. అయితే వీరిని ఈసీ అధికారులు అడ్డుకున్నారని చెప్పారు. బురఖా ధరించిన మహిళల గుర్తింపును తనిఖీ చేయకపోతే, నకిలీ ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. సరైన తనిఖీ మాత్రమే న్యాయమైన, పారదర్శకమైన ఓటింగ్‌కు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బురఖా ధరించిన మహిళలను తనిఖీ చేసేందుకు తగిన సంఖ్యలో మహిళా పోలీసులను పోలింగ్ కేంద్రాల వద్ద తప్పనిసరిగా మోహరించాలని ఆయన అన్నారు. ఓటరు ఐడీ కార్డులను తనిఖీ చేస్తున్న పోలీసులపై ప్రతిపక్ష సమాజ్ వాదీ పార్టీ ధ్వజమెత్తింది. పార్టీ చీఫ్, లోక్‌సభ ఎంపీ అఖిలేష్ యాదవ్ ఇద్దరు పోలీసులు ఓటర్ల గుర్తింపు కార్డులు అడిగే వీడియోను షేర్ చేస్తూ.. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ జోక్యాన్ని కోరారు."ఎన్నికల సంఘం యాక్టివ్‌గా ఉంటే.. పోలీసులు ఓటర్ల ఐడీలను తనిఖీ చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. రోడ్లు మూసివేయకుండా, ఐడీలను స్వాధీనం చేసుకోకుండా, ఓటర్లను బెదిరించకుండా, ఓటింగ్ వేగం మందగించకుండా, సమయం వృధా కాకుండా చూసుకోవాలని అన్నారు. అధికార పార్టీకి ప్రతినిధిగా ఉండకుండా పరిపాలనను చూసుకోవాలని తెలిపారు. అయితే అఖిలేష్ యాదవ్ పోస్టుపై కాన్పూర్ పోలీసులు సైతం స్పందించారు. ఓటర్లను తనిఖీ చేసిన సంబంధిత అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.. ఎన్నికల సమయంలో రాష్ట్ర పోలీసులు ఎన్నికల సంఘం ఆధీనంలోకి వస్తారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేయడానికి మార్గదర్శకాలను ఉల్లంఘించిన పోలీసు సిబ్బందిని కూడా ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది.

# మూడో ప్రపంచయుద్ధం.. వినాశనం తప్పదా?







అగ్రరాజ్యం అమెరికా ఎన్నికల ఫలితం మూడో ప్రపంచ యుద్ధానికి తెరలేపిందా? అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ విజయాన్ని జీర్ణించుకోలేని బైడెన్.. ప్రపంచ యుద్ధానికి తెరలేపే నిర్ణయం తీసుకున్నారా? అంటే ప్రపంచ దేశాల మేధావులు అవుననే అంటున్నారు. బైడెన్ ఓటమి ఉక్రోషంతో తీసుకున్నా, వయస్సు రిత్యా వివేకం, వివేచనా కోల్పోయి తీసుకున్నా.. ఆయన నిర్ణయం ప్రపంచాన్ని మూడో ప్రపంచ యుద్ధం ముంగిట నిలిపింది. ఇంతకీ బైడెన్ ఏం చేశారంటే.. అమెరికా ఇచ్చిన క్షిపణులను ఉక్రెయిన్ రష్యాపై ప్రయోగించడానికి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పుతిన్... అణ్వాయుధాలను యుద్ధంలో ఉపయోగించడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వ్యులు ఇచ్చేశారు. దీంతో ప్రపంచం అంతటా యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. ఉక్రెయిన్ కు ఆయుధాలు సరఫరా చేసే ఏ దేశంపైనైనా దాడులు చేస్తామని పుతిన్ గతంలోనే హెచ్చరించిన సంగతి తెలిసిదే. ఆ సమయంలోనే ఆయన అణు దాడికి కూడా వెనుకాడబోమని విస్పష్టంగా చెప్పారు. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు బైడెన్ అధికారం నుంచి దిగిపోవడానికి సరిగ్గా రెండు నెలల ముందు తమ దేశం సరఫరా చేసిన క్షిపణులను రష్యాపై ప్రయోగించడానికి ఉక్రెయిన్ కు అనుమతి ఇచ్చేశారు. దీంతో మండిపడిన పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి తమ సైన్యానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. వాస్తవానికి ట్రంప్ ఎన్నికలలో గెలవడానికి ప్రధాన కారణం తాను అధికారంలోకి వస్తే రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తానని ఇచ్చిన హామీయే అని చెప్పడానికి సందేహించాల్సిన అవసరం లేదు. పుతిన్, ట్రంప్ ల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. దీంతో అమెరికన్లు ఆయన అధికార పగ్గాలు చేపడితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలరని నమ్మారు. అదే సమయంలో ట్రంప్ కు ప్రత్యర్థిగా అమెరికా ఎన్నికలలో పోటీ చేసిన బైడెన్ నాల విధాకారణంగానే ఓటమి పాలయ్యారు.%మహారా బైడెన్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన నాటి నుంచీ ఇజ్రాయెల్ కు మద్దతుగా నిలిచారు. పరోక్షంగా పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని ప్రోత్సహించారు. ఈ నేపథ్యంలోనే ప్రపంచానికి పెద్దన్నగా తనకు తాను చెప్పుకునే అమెరికా ఉక్రెయిన్ కు తన క్షిపణుల వినియోగానికి అనుమతించడం ద్వారా రష్యాను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టిందని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టేంత వరకూ రష్యా, ఉక్రెయిన్ల మధ్య ఉద్రిక్తతలు, పరస్పర దాడులు పెచ్చరిల్లకుండా ఇరు దేశాలు నియంత్రణ పాటించాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి.

# చెప్పేకొద్దీ అంత పంతం ఎందుకు.. కేంద్రానికి సీఎం మాస్ వార్నింగ్..!



ప్రాంతీయవాదాన్ని బలంగా వినిపించడంలో తమిళనాడు ప్రభుత్వం ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. అది భాషాపరమైన అంశమైన సాంప్రదాయాలైనా.. కేంద్రం తీసుకున్న నిర్ణయాల్లో అది ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నచ్చని అంశమైతే అందుకోసం ఎంత దూరమైనా పోరాడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. గతంలో జల్లికట్టు విషయంలో సుప్రీంకోర్టు నిషేధం ఉన్న యావత్ తమిళనాడు ప్రజలు ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేసి, కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా అనుమతినిచ్చేదాకా పోరాటం కొనసాగింది. అలాంటిది కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని లెక్కచేయకుండా మాపై బలవంతంగా హిందీని రుద్దాలని చూస్తే మేము ఊరుకోమని అన్ని ప్రభుత్వాలు కేంద్రాన్ని హెచ్చరించాయి. తాజాగా మరోసారి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్రానికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం రాకముందు వచ్చిన తర్వాత కూడా తమిళ రాష్ట్రంలో హిందీ భాష అమలు చేయడానికి వ్యతిరేకిస్తూ పోరాటాలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. 1960లో ద్రవిడ కళగం అనే పార్టీ నుంచి విడిపోయి ద్రవిడ మున్నేట్ర కలగంగా ఏర్పడ్డ డిఎంకె అప్పటి నుంచి హిందీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే ఉంది. ఆ తర్వాత వచ్చిన ఏడీఎంకే ప్రభుత్వం కూడా తమిళుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని సెంటిమెంట్ అంశంగా భావించి హిందీని వ్యతిరేకిస్తూనే వచ్చింది. ఇటీవల కొద్ది కొద్దిగా తమిళనాడులో హిందీ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. గతంలో తమిళనాడులో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు రైల్వేస్టేషన్‌లో బోర్డుల్లో తమిళం ఇంగ్లీషు అక్షరాలు మాత్రమే ఉండేవి.. మూడేళ్ల క్రితం నుంచి రైల్వే స్టేషన్‌లో హిందీ అక్షరాల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల వాటిని వ్యతిరేకించేవారు తొలగించినప్పటికీ మిగిలిన చోట్ల హిందీ బోర్డులు కొనసాగుతూనే ఉన్నాయి.తాగారా చెన్నైలో ఉన్న ఎల్ఐసి కార్యాలయం.. ఎల్ఐసి వెబ్‌సైట్‌లో ఆంగ్లం, తమిళం ఆప్షన్ తొలగించి హిందీ మాత్రమే ఉంచడాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా ఆక్షేపించింది. దశాబ్దాలుగా హిందీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న మాపై బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నాన్ని కేంద్రం పదే పదే చేస్తుండడానికి సీఎం స్టాలిన్ తప్పుపట్టారు. ప్రాంతీయ భాషలను తొలగించడమే కాకుండా ఇంగ్లీష్ ఎంచుకున్నా కూడా హిందీ భాషలోనే ఉండడం సరైనది కాదన్నారు. ఇది భారతదేశ వైవిధ్యాన్ని తుంగలో తొక్కి బలవంతంగా హిందీ భాషని మాపై వృద్ధి ప్రయోగమే తప్ప మరొకటి కాదని స్టాలిన్ అన్నారు. ఎల్ఐసి భారతీయులందరికీ ప్రోత్సాహంతో అభివృద్ధి చెందుతున్నప్పుడు మెజారిటీ ఖాతాదారులకు ద్రోహం చేసే అధికారం మీకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ భాష దౌర్జన్యాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కేంద్రానికి వ్యతిరేకంగా హిందీ పై తమిళనాడు చేస్తున్న పోరాటం మరోసారి తెరపైకి వచ్చింది.

# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియాలోకి షమీ..?



టీమిండియా పేసర్ మొహమ్మద్ షమీ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతున్నాడా అంటే అవుననే సమాధానమే వినిపిస్తుంది. గాయం కారణంగా గతేడాది కాలంగా కాంపిటేటివ్ క్రికెట్‌కు దూరంగా ఉన్న షమీ ఇటీవలే ఓ రంజీ మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో షమీ ఏడు వికెట్లు తీసి సత్తా చాటాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత జట్టును ప్రకటించిన సమయానికి షమీ పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. అందుకే అతన్ని మెగా సిరీస్‌కు ఎంపిక చేయలేదు. అయితే ప్రస్తుతం టీమిండియా ఉన్న పరిస్థితుల్లో టీమిండియా మేనేజ్‌మెంట్ షమీ వైపు చూస్తుంది. బీజీటీ?కి అతన్ని ఎంపిక చేస్తే బాగుంటుందని ఆలోచిస్తుంది. షమీ పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో పాటు రంజీ మ్యాచ్‌లో 40కి పైగా ఓవర్లు వేసి పూర్వ స్థితి?కి చేరాడు. బీజీటీ సుదీర్ఘకాలం? సాగనుంది కాబట్టి షమీని ఏ సమయంలోనైనా భారత జట్టుకు ఎంపిక చేయవచ్చని తెలుస్తుంది. భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ అంశానికి బలం చేకూరుస్తున్నాయి. మోర్నీ మోర్కెల్ ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో మాట్లాడుతూ.. మేము షమీని చాలా దగ్గర నుంచి గమనిస్తున్నాం. అతను సంవత్సరం పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. షమీ తిరిగి క్రికెట్ ఆడటం టీమిండియాకు సానుకూలాంశం. షమీ తిరిగి జట్టులో చేరేందుకు తాము చేయాల్సినవన్నీ చేస్తున్నాం. భారత్‌లో షమీకి దగ్గరగా ఉన్న వాళ్లతో మేము టచ్‌లో ఉన్నాం. షమీ వరల్డ్ క్లాస్ బౌలర్ అనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నాడు. మోర్నీ మాటలను బట్టి చూస్తే షమీని బీజీటీలో బరిలోకి దించేందుకు టీమిండియా మేనేజ్‌మెంట్ శతవిధాల ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. బీజీటీలో షమీ సేవలు టీమిండియాకు చాలా అవసరం. ఈసారి బీజీటీలో భారత పేస్ అటాక్ మునుపెన్నడూ లేనంత బలహీనంగా కనిపిస్తుంది. ప్రస్తుత జట్టులో బుమ్రా ఒక్కడే అనుభవజ్ఞుడైన పేసర్. సిరాజ్‌కు ఆస్ట్రేలియాలో ఆడిన అనుభవం ఉన్నా, ఇటీవలికాలంలో అతను పెద్దగా ఫామ్‌లో లేడు. మిగతా పేసర్లు ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణలకు అనుభవం చాలా తక్కువ. ఈ పరిస్థితుల్లో షమీ జట్టులో ఉంటే టీమిండియా విజయావకాశాలు మెరుగుపడతాయి. మరి భారత మేనేజ్‌మెంట్ ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## కపిల్ రికార్డుపై కన్నేసిన బుమ్రా

టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా భారత దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ పేరిట నమోదై ఉన్న ఓ భారీ రికార్డుపై కన్నేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా మరో 20 వికెట్లు తీస్తే ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ఈ రికార్డు ప్రస్తుతం కపిల్ దేవ్ పేరిట ఉంది. కపిల్ ఆసీస్ గడ్డపై 11 మ్యాచ్‌ల్లో 51 వికెట్లు తీశాడు. కంగారూల గడ్డపై అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో బుమ్రా ప్రస్తుతం ఐదో స్థానంలో ఉన్నాడు. బుమ్రా ఆసీస్‌లో 7 మ్యాచ్‌లు ఆడి 32 వికెట్లు తీశాడు. ఈ జాబితాలో బుమ్రాకు ముందు కపిల్ దేవ్ (51), అనిల్ కుంబ్లే (49), రవిచంద్రన్ అశ్విన్ (39), బిషన్ సింగ్ బేడీ (35) ఉన్నారు. బీజీటీలో మొత్తం ఐదు టెస్టులు జరగనున్న నేపథ్యంలో కపిల్ రికార్డును బద్దలు కొట్టడం బుమ్రాకు పెద్ద విషయమేమీ కాకపోవచ్చు. అందులోనూ ఆసీస్ పిచ్‌లు పేసర్లకు అనుకూలంగా ఉంటాయి కాబట్టి బుమ్రాకు కపిల్ రికార్డును అధిగమించడం మరింత సలభమవుతుంది. కాగా, బీజీటీలో భాగంగా ఆసీస్‌తో జరగబోయే తొలి టెస్ట్ పెర్త్ వేదికగా నవంబర్ 22 నుంచి ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు భారత రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ దూరంగా ఉన్నాడు. రోహిత్ భార్య రితిక రెండో బిడ్డకు జన్మనివ్వడంతో అతను భారత్‌లోనే ఉండిపోయాడు. దీంతో తొలి టెస్ట్‌లో బుమ్రా టీమిండియాకు నాయకత్వం వహించనున్నాడు. బుమ్రా టెస్ట్‌లో టీమిండియాకు సారధిగా వ్యవహరించడం? ఇది రెండోసారి. 2022లో ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌లో బుమ్రా తొలి సారి టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. దురదృష్టవశాత్తు ఆ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపాలైంది. మరి బుమ్రా కెప్టెన్‌గా తన రెండో టెస్ట్‌లోనైనా టీమిండియాను గెలిపిస్తాడో లేదో వేచి చూడాలి.





## కోహ్లి ‘కీ’లకం!



జట్టుకు దూకుడు నేర్పిన సారథి... విదేశీ పిచ్‌లపై సైతం అలవోకగా పరుగులు చేయగల నేర్పరి... టెక్నిక్, టెంపర్‌మెంట్‌లో అతడికెవరూ రారు సాటి! కంగారూ గడ్డపై పరుగులు చేసేందుకు సహచరలంతా తీవ్రంగా తడబడుతుంటే... ఆసీస్ బౌలర్లను ఎలా ఎదుర్కోవాలో నిరూపించిన అసలు సిసలు నాయకుడు అతడు. అందుకే ప్రస్తుతం అతడు పెద్దగా ఫామ్‌లో లేకపోయినా... కీలక ‘బోర్డర్-గావస్కర్’ ట్రోఫీ సిరీస్‌కు ముందు ఎవరినోట విన్నా అతడి గురించే చర్చ. ‘బాడీలైన్’ బౌలింగ్‌తో ఇబ్బంది పట్టాలని ఒకరు... రెచ్చగొట్టకుండా వదిలేయాలని మరొకరు... ఇలా ఆస్ట్రేలియా మాజీ ఆటగాళ్లంతా తీవ్రంగా చర్చిస్తున్న ఆ ప్లేయర్ మరెవరో కాదు... టీమిండియా మాజీ సారథి విరాట్ కోహ్లి. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ కు గురైన టీమిండియా... ఆసీస్ పర్యటనలో ఆకట్టుకోవాలంటే అతడు రాణించాల్సిన అవసరం ఎంతో ఉంది! సుదీర్ఘ ఫార్మాట్‌ను అమితంగా ఇష్టపడే విరాట్ కోహ్లికి ఆస్ట్రేలియాపై మెరుగైన రికార్డు ఉంది. క్రీజులో కుదురుకుంటే మంచినీళ్ల ప్రాయంలా పరుగులు రాబట్టే విరాట్... ఆసీస్‌లో ఆసీస్‌పై అదరగొట్టాడు.

కంగారూ గడ్డపై ఇప్పటి వరకు 13 టెస్టులు ఆడిన కోహ్లి 1352 పరుగులు చేశాడు. 54.08 సగటు నమోదు చేసిన విరాట్... 6 సెంచరీలు, 4 అర్ధశతకాలు కొట్టాడు. పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై యాభైకి పైగా సగటుతో పరుగులు రాబట్టడం అంటే మామూలు విషయం కాదు. సుదీర్ఘ కాలంగా భారత జట్టులో కీలక సభ్యుడిగా సాగుతున్న విరాట్ తన కెరీర్‌లో దాదాపు చివరి ఆసీస్ పర్యటనకు సిద్ధమవుతున్నాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న ‘బోర్డర్-గావస్కర్’ సిరీస్‌లో అందరి దృష్టి కోహ్లిపైనే నిలవనుంది. వ్యక్తిగత కారణాల వల్ల రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ తొలి టెస్టుకు అందుబాటులో లేకపోవడం... మరో యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ గాయంతో జట్టుకు దూరమవడం... గత పర్యటనలో అదరగొట్టిన సీనియర్ ప్లేయర్లు చతేశ్వర్ పుజారా, అజింక్యా రహానే ఇప్పుడు జట్టులోనే లేకపోవడం... ఇవన్నీ వెరసి విరాట్ కోహ్లి విలువను మరింత పెంచాయి. పెద్దగా అనుభవం లేని యశస్వి జైస్వాల్, ఇప్పటి వరకు అరంగేట్రమే చేయని అభిమన్యు ఈశ్వరన్, నిలకడ లోపించిన కేఎల్ రాహుల్, తొలిసారి ఆసీస్‌లో పర్యటిస్తున్న ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, దేవదత్ పడిక్కల్ వంటి వాళ్లతో కూడిన బ్యాటింగ్ లైనప్‌లో కోహ్లి ఒక్కడే శిఖరంలా కనిపిస్తున్నాడు. పరీక్ష పెట్టే పేస్ పిచ్‌లు, సవాలు విసిరే బౌన్సీ వికెట్‌లు స్వాగతం పలుకుతున్న సమయంలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే బ్యాటింగ్ దళాన్ని ముందుండి నడిపించాల్సిన బాధ్యత కోహ్లిదే.

ఫామ్ అందుకుంటాడా...

గత రెండు పర్యాయాలు ఆస్ట్రేలియా గడ్డపై అద్వితీయ ప్రదర్శన కనబర్చిన టీమిండియా... ‘బోర్డర్-గావస్కర్’ సిరీస్‌ను ఒడిసి పట్టింది. ముచ్చటగా మూడోసారి అదే జోరు కొనసాగాలంటే బ్యాటింగ్ బలగం రాణించాల్సిన అవసరముంది. అయితే సహనానికి పరీక్ష పెట్టే ఆసీస్ పిచ్‌లపై మెరుగైన ప్రదర్శన చేయాలంటే మొక్కవోని దీక్ష ముఖ్యం. తాజాగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో సిరీస్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయిన కోహ్లి... మూడు మ్యాచ్‌ల్లో కలిపి 100 పరుగులు కూడా చేయలేదు. మరి ఇలాంటి స్థితిలో పెద్దగా అనుభవం లేని బ్యాటింగ్ ఆర్డర్‌తో భారత జట్టు ప్రతిష్టాత్మక ట్రోఫీ నిలబెట్టుకోవాలంటే కోహ్లి సత్తా చాటాల్సిన అవసరముంది. భారత జట్టు వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధించాలంటే టీమిండియా ఈ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండా... 4-0తో ట్రోఫీ చేజిక్కించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరి ఇది సాధ్యపడాలంటే కోహ్లి తనలోని అసలు సిసలు పోరాట యోధుడిని తట్టి లేపాల్సిన అవసరముంది. గతంతో ఫార్మాట్‌తో సంబంధం లేకుండా చెలరేగిపోయిన కోహ్లి... కొంతకాలంగా నెమ్మదించాడు. మునుపటి మెరుపులు మెరిపించ లేకపోతున్నాడు. ఈ ఏడాది 6 టెస్టులు ఆడిన కోహ్లి... అందులో 22.72 సగటుతో కేవలం 250 పరుగులు మాత్రమే చేశాడు. జట్టుకు అవసరమైన సమయంలో రాణిస్తాడనే నమ్మకం సాధించిన కోహ్లి... ఆసీస్ పర్యటనలో అదరగొట్టాలని అభిమానులు ఆశిస్తున్నారు.

కోహ్లిని వదిలేయండి: వాట్సన్

కీలక సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా ఆటగాళ్లకు... ఆ దేశ మాజీ ఓపెనర్ షేన్ వాట్సన్ కీలక సూచన చేశాడు. మైదానంలో కోహ్లి జోలికి వెళ్లకుండా ఉండటమే మంచిదని తమ ప్లేయర్లకు చెప్పాడు. రెచ్చగొడితే కోహ్లిలోని అత్యుత్తమ ఆటగాడు బయటకు వస్తాడని హితవు పలికాడు. ‘విరాట్‌ను దగ్గర నుంచి గమనించా. అతడిలో మెరుగైన ప్రదర్శన చేయాలనే కసి ఎక్కువ. అది లోలోపల ఎప్పుడూ రగులుతూనే ఉంటుంది. దాన్ని రెచ్చగొట్టి బయటకు తీయకపోవడమే మేలు. అందుకే ఆసీస్ ఆటగాళ్లు అతడిని వదిలేయాలి. లేకుంటే అతడు చాలా ప్రమాదకరం’ అని వాట్సన్ అన్నాడు. ఇప్పటి వరకు ఐదుసార్లు ఆసీస్‌లో పర్యటించిన కోహ్లి... 2014-15 పర్యటనలో 86.50 సగటుతో 692 పరుగులు చేశాడు. ‘ఆసీస్‌లో అతడు ఎలాంటి ప్రదర్శన కనబర్చాడో అందరికీ తెలుసు. అత్యుత్తమ స్థాయిలో ఉన్నప్పుడు అతడు ప్రతి బంతిని మెరుగ్గా అర్థం చేసుకుంటాడు. అది జరగకుండా ఉండాలనే కోరుకుంటున్నా’ అని వాట్సన్ అన్నాడు.

కోహ్లికి బాడీలైన్ బౌలింగ్ చేయాలి: హీలీ

భారత ప్రధాన ఆటగాడు కోహ్లిని అడ్డుకోవాలంటే బాడీలైన్ బౌలింగ్‌తో ఇబ్బంది పెట్టాలని ఆసీస్ ఆటగాళ్లకు ఆ దేశ మాజీ ప్లేయర్ ఇయాన్ హీలీ సూచించాడు. పదే పదే ముందరి ప్యాడ్‌ను లక్ష్యంగా చేసుకొని బంతులేయడం ద్వారా అతడిని బ్యాక్‌ఫుట్‌కు పరిమితం చేసి త్వరగా అవుట్ చేయవచ్చని సూచించాడు. ‘తొలి టెస్టులో ఆస్ట్రేలియా పేసర్లు కోహ్లికి ఎలా బౌలింగ్ చేస్తారో చూసేందుకు ఆసక్తిగా చూస్తున్నా. క్రీజులో కోహ్లి మెరుగైన కాళ్ల కదలికలు కనబర్చితే అతడు త్వరగా కుదురుకుంటాడు. అందుకే ముందరి ప్యాడ్ లక్ష్యంగా ప్రయత్నించాలి. అప్పుడే అతడిని నియంత్రించవచ్చు. ఒకవేళ అది ఫలితాన్ని ఇవ్వకపోతే. బాడీలైన్ బౌలింగ్ చేయడం మంచిది’ అని హీలీ ఆసీస్ పేసర్లకు హితవు పలికాడు.

విరాట్ ఒక చాంపియన్: లయన్

భారత సీనియర్ ప్లేయర్ విరాట్ కోహ్లిపై ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లయన్ ప్రశంసలు కురిపించాడు. విరాట్ అసలు సిసలు చాంపియన్ అని అన్నాడు. గత 60 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో కోహ్లి కేవలం 2 సెంచరీలు, 11 అర్ధశతకాలు మాత్రమే చేసినా... అతడిని తక్కువ అంచనా వేయడం లేదని లయన్ పేర్కొన్నాడు. ‘ఫామ్‌లో ఉన్నాడా లేదా అనేది పక్కన పెడితే... అతడి రికార్డులు నమ్మశక్యం కానివి. అతడి పట్ల నాకు గౌరవం ఉంది. అతడిని అవుట్ చేయాలని తప్పక ప్రయత్నిస్తా. కానీ అది ఎంత కష్టమో నాకు తెలుసు. చాన్నాళ్లుగా మా మధ్య రసవత్తర సమరం జరుగుతుంది. కోహ్లి, స్మిత్ అత్యుత్తమ స్థాయి ఆటగాళ్లు’ అని లయన్ అన్నాడు.

## ఓటమితో కెరీర్‌ను ముగించిన నదాల్



టెన్నిస్ దిగ్గజం, స్పానిష్ బుల్ రఫేల్ నదాల్ తన సెన్సేషనల్ కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడేశాడు. నదాల్ తన కెరీర్‌ను ఓటమితో ముగించాడు. డేవిస్ కప్‌లో స్పెయిన్ నెదర్లాండ్స్ చేతిలో ఓడటంతో నదాల్ కెరీర్ ముగిసింది. నదాల్ తన చివరి మ్యాచ్‌లో బోటిక్ వాన్ డి జాండ్‌స్కల్ప్ చేతిలో వరుస సెట్లలో (4-6, 4-6) ఓడాడు. డేవిస్ కప్ క్వార్టర్ ఫైనల్లో నెదర్లాండ్స్ స్పెయిన్‌పై 2-1 తేడాతో గెలుపొందింది. తొలి సింగిల్స్‌లో నదాల్ ఓడగా.. రెండో సింగిల్స్‌లో కార్లోస్ అల్‌కరాజ్.. టల్లోన్ గ్రీక్‌స్పూర్‌ను 7-6 (7/0), 6-3 తేడాతో ఓడించాడు. డిసైడర్ డబుల్స్‌లో డచ్ జంట విజేతగా నిలిచి సెమీస్‌కు చేరింది. సెమీస్‌లో నెదర్లాండ్స్ కెనడా లేదా జర్మనీతో తలపడుతుంది. కాగా, డేవిస్ కప్‌తో ఆటకు వీడ్కోలు పలుకుతానని నదాల్ గత నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే. నదాల్ తన కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్‌లు సాధించాడు. 38 ఏళ్ల నదాల్ గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్నాడు. ఈ ఏడాది జులై నుంచి నదాల్ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. నదాల్ తన చివరి మ్యాచ్ సందర్భంగా తీవ్రమైన భావోద్వేగానికి లోనయ్యాడు. స్పానిష్ బుల్‌ను చివరి సారి బరిలో చూసేందుకు దాదాపు 10000 అభిమానులు ఎరినాకు వచ్చారు. రఫా.. రఫా అనే కేకేలతో మైదానం మార్మోగింది. స్పెయిన్ జాతీయ గీతాలాపన సందర్భంగా నదాల్ కన్నీళ్లు ఆపుకోలేకపోయాడు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com